UNIVERSAL LIBRARY
OU_204965
UNIVERSAL LIBRARY

# పండితాభిప్రాయములు.

మహామహోపాధ్యాయ, శతావధాని

శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు

గుంటూరు.

శ్రీలక్ష్మీహయగ్రీవోవిజయతేతరాం

ఈ **మురళీధరవిలాసమను,** కల్పితకథాప్రబంధము నిండు మించుగ నామూలాగ్రము వింటిననియే చెప్పెదను. దీర్ఘసంస్కృత సమాసఘటాయుక్తములయ్యును, శ్రవణమాత్రముననే, బహిరంతః స్ఫురత్ప్రసాదవిశదములై యొప్పు, సీసపద్యములెంతయు. మనోహరములై యొప్పుచున్నయవి. జాతిపూలమాలికలఁ బోలినవి యనుటంజేసి, యాపద్యములు భక్తిశృంగారరసములతోనిండి శ్రీజయదేవుని పద్యముల ననుకరించుచున్నయవి. ఏతద్గ్రంథకర్త వయసునఁ జిన్నవాఁడై నను. వివేకఁగావలసిన యూహాపోహలలో గడుంగడు పెద్దయని నానిశ్చయము. ఇట్టి కల్పితప్రబంధములుమాత్రమే, కవులయొక్క సహజప్రతిభనుఁ జాటును. ఈదాలకివి యుండినట్టి ప్రబంధములు రచించి యాబాలగోపాలము నుద్ధరించుగాత యని నాయాశీస్సు.

"కింకవీంద్ర ఘటాపంచాననేత్యాది బిరుద భూషణ, కళాప్రపూర్ణ"

"శతావధాని" శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు

(తిరుపతి వేంకట కవులు)

కడియం, తూ॥ గో॥ జిల్లా.

"మురళీధర విలాసము" అను నీకావ్యము, కేవలము కల్పితమైన కథా వస్తువుగలది. దీని ధారాశుద్ధి సర్వథా ప్రాచీనమహాకవుల సన్నయామలధారతోఁ బోలఁ దగఁ గలదని వ్రాయుటలో లేశమునైన నత్యుక్తియుండదు. ఈకాలమునందేకాదు. పూర్వకాలమునఁగూడ నిట్టి ధారాశుద్ధిగల కవులు కడుంగడు మృగ్యులుగా నేయుందురు. ఈకవిపుంగవుని పేరు గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు హయగ్రీవోపాసకులు ఈయన కవితాధారను బాగుగా గణింపఁ గల్గిన కవులు.

శ్లో॥ "దేవీంవాచ ముపాసతేహి బహవస్సారంతు సారస్వతం
జానీతే నితరామసౌ గురుకులక్లిష్టోమురారిః కవిః॥

అనెడు శ్లోకార్థమును స్మరించి తీరుదురని నాపూర్ణ విశ్వాసము. అఖండయతులు కొన్ని వీరి కవనమందు లాక్షణికుల సమ్మతి కన్నఁ గొంత యధిక స్వాతంత్ర్యమును వహించినట్లు తెల్పెదిని. అది కవియెఱిఁగి ప్రయోగించినవే యగుటచేఁ బ్రమాదపతితములను కొనరాదు. సర్వథా ఇమ్మహాకవి కవనము పండితకవీంద్రస్తోత్రపాత్రమని నాయభిప్రాయము. భగవంతుఁ డీయనకు నిరామయాయురైశ్వర్యముల నొసంగుగాకయని యాశీర్వదించుచున్నాను.

శ్రీమాన్ ఉ॥ వే॥

శ్రీ మదర్ధంకి తిరుమలసముద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార

తిరు వేంగడ తాత దేశికాచార్యస్వామి వారు

తిక్కిశ్యపాడు—అగ్రహారము.

శ్లో॥ రామానుజస్య మురళీనినదామృతౌఘం
 ఘూమో నపీయ వినిపృత్తమహాశనాయాః।
 స్తబ్ధా అపి క్షణమమందమిమాశ్చర్యన్త్యే
 గావోవహన్తి పరమంహారసంస్వతోత్ర॥

శ్లో॥ ముగ్ధా అపి స్వరతమూఢవిదగ్ధభావా
 రక్తా అపి ప్రవిమలాస్సతతం ప్రకృత్యా।
 రామానుజాహ్వయ కవేర్హిగిరోస్య పుంసాం
 తేషాంప్రియా ఇవ హరంతి నమానసాని॥

శ్లో॥ ఇత్థం వినివేదయితా
 గుదిమెళ్ళ రమానుజోక్తి హృతచేతాః।
 శ్రీశైలవంశ జన్మా
 వేంకట తాత దేశికాచార్యం॥

మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ కవిసార్వభౌమ

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు

రాజమహేంద్రవరము.

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాకు జెందిన ముత్తుపల్లి అగ్ర
హారమున నివసించియుండు శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజా

చార్యులుగారు రచించిన "మురళీధరవిలాస" మను పద్య ప్రబంధము కవిగారు వచ్చి చదివి నాకు వినిపించినారు. గ్రంథమంతయు వినకున్నను స్థాలీపులాకన్యాయముగఁ దద్రచనయంతయు నెఱింగితి. ఆచార్యులుగారు, సంస్కృతాంధ్రములయందు, నిరుపమాన పాండిత్యముగలిగి యీగ్రంథము రచించియున్నవారు. ఇది కల్పిత గ్రంథము. ఇందుఁ బెద్దపెద్ద సంస్కృత సమాసములు విస్తరించి యున్నవి. అవి సుసాధుపదసంకలితములు గాన మనోహరముగానే యున్నవి. ఇది ధారాశుద్ధి గలిగి, శయ్యాపాకవృత్త్యాద్యుత్తమగుణంబులతో నొప్పుచున్నయది. వీరిగ్రంథమందుఁ గవిత్రయము వారంగీకరింపనివియు నిప్పటి మహాకవివృషభు లంగీకరించి వాడుచున్నవి యగు కొన్ని ప్రయోగములుచేసి యున్నారు. అవి సర్వసమ్మతములై విరాజిల్లుంగాక! ఉభయ భాషాభూషణులగు నిక్కవిగారు సహజ మాధుర్య రమాధుర్యమగు నిజకవితాశైలితో నిట్లనేక గ్రంథములు రచించి ఆంధ్రభారతి నలంకరింతురుగాక యనియు వారికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యము లొసంగుఁగాక యనియు గోరుచున్నాను.

---

శ్రీమతే రామానుజాయనమః

"తర్కశిరోమణి"

శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులవారు

హిందూ క్రైస్తవ కళాశాలా పండితులు గుంటూరు.

మురళీధర విలాసమును రచించిన కవి నాకు చిరకాలమునుండియు బరిచితుఁడు బంధువుఁడును. వీరిని కవిత్వమునుగూర్చి బాల్యమాదిగ మధురకవితావిహారులగు "శతావధాని" శ్రీ చెళ్ల

పిళ్ళ వేంకటశాస్త్రిగారు స్వయముగా చేసిన ప్రశంసను నేను చూచి తిని. వారనుడివినది సర్వథా; సత్యము. వారుట్టంకించిన ధారాళ ధ్వని గురించి వారికన్న బూర్వమే ఈ కవి గ్రంథములలో దేనినో నేనుగ్గడించుచూ నిరూపించి యుంటిని. అనాటికన్న ఈనాడు ఈ కవి కవితాస్రవంతి మాధుర్యమునందును ధారయందును గూడ నభి వృద్ధినొంది యౌవన మలంకరించుచున్నది. పదవిన్యాసమునందును శ్లేషౌచిత్యాదులయందునుగూడ నింక నొక్కింత స్ఫురితమగునేని ఈతని కవిత సర్వతోముఖముగా వృద్ధమై గడుసుమీరి ప్రౌఢ మాగ లదు. నన్నయాదుల కవితామార్గమందుండదగినదనుట సర్వవిధ ముల సత్యమని ప్రమాణీత మొనర్చుచున్నాను. ఈ కవి కింకను భావనాది సామర్థ్యమును సమకూర్చి సర్వేశ్వరుడు తన చరిత్రము ను లోకులకు కర్ణపేయముగా నొనర్చునుగాక యని ఆశాసించు చున్నాను.

---

నమ శ్శ్రీ రంగనాథాయ

న్యాయభాస్కర

శ్రీమాన్ గుదిమెళ్ళ తిరుమల వేంకటరంగాచార్యులవారు

చినశ్రీరంగపురం - అగ్రహారము.

చ॥ "కవనవిశారదుం"డని ప్రకాస్తి వహించిన "రామసూరి" ప్రా
భవమున నూత్నపద్ధతిని భవ్యగతి రచియించినట్టి యీ
భవభయతారకంబగు ప్రబంధమదెంతయొ కావ్యలక్ష్మితో
హవణిని లబ్ధవర్ణుల నహో యనిపించును సర్వరీతులన్.

గీ॥ కృష్ణవేణీ తటీసన్నికృష్టమగుచు
వరగలించెడు శ్రీరంగపుర విహారి
స్వామిదైవము శ్రీరంగనాయకుండు
క్షేమము నొసంగి కవిని రక్షించుగాక.

ఉ॥ వేంకటరంగ దేశిక కవిజ్ఞ శిఖామణి నైజభక్తి సము
ట్టంకిత విశ్వవిశ్వనుడిదాతలనాథ సభాప్రతిష్ఠుడై
వెంచివిధుర్గదాపదపదాలి పదానమురంభరుండు ని
శ్చంకుడు మాధవాంఘ్రి జలజభ్రమరుండిటు ప్రస్తుతించెడున్

---

అభినవ సరస్వతీ పత్రికా సంపాదకులగు

అష్టావధాని

శ్రీ వాసపాటి పట్టాభిరామ శాస్త్రిగారు

వాసపాడు.

"మురళీధర విలాసము"

ఈ గ్రంథమొక కల్పిత కథ. కాని కల్పన బహుమనోహరము, భక్తిరసము ప్రవహించుచున్నది. భక్తిరసముతోపాటు శృంగారరసమును దొంగిపాతెడిని. ప్రతిపద్యమనోహరము. ఆపద్యములావిష్కృతసంస్కృతాంధ్ర పాండిత్యములు. దీర్ఘ సంస్కృత సమాసభూయిష్ఠములు, సమాసములు, దీర్ఘములయ్యును, సకృత్పఠ

సమాత్రక్షేయ సర్వార్థములు సహకార ఫలభక్షణమునం బోలె సమ్యగాసంపాదనీయములు. వేయేల ? ఈగ్రంథ మొకసారి చదివిన పాఠకులెల్లాళ్ళును విమర్శక ముహుర్ముహుః పఠనమున బహుశ్రద్ధ వహింతురనుట స్వభావోక్తి. అట్టి శ్రద్ధ వహింపఁజేయుటకు గ్రంథకర్త ప్రకృతకాలీనపు పోకడలుగావు హేతువు? ప్రాచీనపుపోఁకడే. పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయము నీగ్రంథము జ్ఞాపకముచేయుచుండునని నాయభిప్రాయము. కవి రేపల్లె తాలూకాలోని ముత్రిపల్లి-అగ్రహారవాస్తవ్యులు శ్రీవైష్ణవులు గుదిమెళ్ళ రామానుజాచార్యులుగారు వీరివయస్సు 25సం॥లు ఇంతలేఁబ్రాయమున వీరి కీగ్రంథ రచించిన సామర్థ్యము దయచేసిన హయగ్రీవదేవుఁ డభివంద్యుఁడు.

నమశ్శ్రీరామానుజమునయే.

స హా ధ్యా యి

శ్రీ స ము ద్రా ల రా మా ను జా చా ర్యు లు

ము_క్తిపల్లి-అగ్రహారము.

శ్లో॥ ఓం తత్సద్బ్రహ్మ శబ్ద ప్రథితముపనిషద్గీత రూపస్స్వరూపం
షాడ్గుణ్యోపేతమీశం ప్రకృతి పురుషయోశ్శుద్ధ సత్వైకతానం
విశ్వోపాదానమప్రాకృత గుణవికృతి వ్యాపి నారాయణాఖ్యం
శ్రీమద్వ్యేంకటేశాకృతి జయతిమహః పాతురామానుజార్యం.

శ్లో॥ రామానుజార్య ! కవివర్య ! భవత్ప్రణీతం
సౌధద్రపస్మయహరం కవిలోక హృద్యం
సత్కావ్యలక్షణయుతంచ తదీయ సేవా
పారిశ_స్త్య బోధక మపశ్య మహం ప్రబంధం.

శ్లో॥ రసభావ గుణాలంకారార్థ శబ్దాదిసౌష్ఠవే
మురళీధృత్ప్రబంధేఽస్మిన్న ప్రతిద్వంద్వమ_స్త్యలం

శ్లో॥ శ్రీహయాస్యాననోదేవః । దిశతా_త్తే సుహృన్మణే
నూత్న గ్రంథ నిర్మాణ । ధౌరంధర్య మితోఽధికం॥

# శ్రీ హయగ్రీవ స్తోత్రమ్

శ్లో॥ శ్రీమాన్ జయతు కృత్యాదౌ
సర్వదా సముపాసితః
తాదృగశ్వాననోదేవః
యస్య భాషామయీ త్రయీ॥

శ్లో॥ జయతు శరణభాజాం దివ్య కారుణ్యమూర్తిః
భవమరుగతిఖేదం ఛాయయానోదమానః
కరచరణకిసాలః బాహుశాఖా విశాలః
ఫణిగిరి భువిబాలః కో ఽపి ముగ్ధస్తమాలః॥

చూ॥ శ్రీరమణీయహార! మునిచిత్తవిహార! మయూరపింఛకో
టీర! సురాసురేంద్రమకుటీతటదీప్రపదాంబుజ ప్రభా
వార! సుమేరుధీర! శ్రిత పాప ధరాధరశతార! భక్తమం
దార! పరావతార! విబుధద్విట్టిలాజకుతార! గోపికా
జార! యదుప్రవీర! వినతకారుణ్యామృతవృష్టిసించితా
గార! శ్రుతి స్ఫురన్మకరకుండలహీర! సహస్ర మన్మథా
కార! వ్రజాంగనాసమితికమ్రతరాంశుకచోర! శ్రీమనో

దారమణీకుమార! నిహతస్మయతాళీయభోగిభోగసం
చార! శరన్నిశాసమయసాంద్రతుషారమయూఖచంద్రికా
సారజడీకృతప్రకృతిశాద్వలసైకతలబ్ధరాసళ్ళం
గార! కళిందజా కృదవగాహవిధాచ్యుతవత్సచిహ్నితా
భీరవధూకుచాగ్రసురభిస్ఫుటకౌంకుమపత్రభంగసం
హార! భవాంధకార వినివారణసూర! సమస్తసద్గుణా
ధార! విలాస భావ దయితాకర కీలిత కర్ణపూర! సం
శీరవమాధురీపరవశీకృతగోపకిశోర! సాంధ్య వే
ళార భసప్రధావనఘులంఘులరావసుపర్ణ కింకిణీ
చారు సుకంఠ ధేనుఖురసంకులధూతరజోవిశేషరే
ఖారుచి చిత్రఫాలఫలకచ్యుతకుంతలభార! ద్రౌపదీ
ఘోరవిపన్నివార! నవగోపవధూమధురాధరామృతా
హార! గభీరసార! సమరాంగణ శూర! ఫలాసుమేయ సం
స్కార! గళోల్లసత్తులసికాదళదామనిగూఢపౌష్పమా
లా రమణీయసౌరభమిళస్మరరందరసాతిలోభమి
ళ్వార సమాగమభ్రమరపంక్తిచలద్వనమాలికాప్రభా
పూరిత కౌస్తుభాభరణముగ్ధభుజాంతరసక్తసత్యభా
మారమణీమణీహృదయమార! రతాంతనితాంతతాంబరా
ధారతి కృత్సమీక్షణసుధారససించితతార! మిత్రవిం
దారచితోపహార! సురదాపరిరంభణవైఖరీమహో
దార! విదర్భ భూపతి సుతాకలిత ప్రపదోపచార! భ
ద్రారచనచ్ఛదామృతసురారిసపానవిశేష విస్మృతా

స్ఫారరతిసార! మందహాసనావృతజాంబవతీసతీసమ
స్మార! నిషేవితద్యుమణిజామధురశీతలతీర! లక్షణా
దార! శ్రుతిప్రచార! నిహతప్రియపార్థవిచార! కంసచా
ణూరకృతాపహార! సుమగోజనసంకలితోపహార! కు
బ్జారచితాంగరాగపరివర్ధితకామవికార! రత్నకే
యూర! కుచేల సంస్కృతి మహోత్సవకార!నమోనమోఽస్తుతే॥

ఉ॥ పావన చంద్రమండల విభాస్వరుఁ డస్మదుపాస్యతౌరిగ
గ్రీవుఁడు నిర్మలస్ఫటికశ్రీ సమదేహుఁడు దివ్య సర్వవి
ద్యా విషయార్థదానవిధదక్షదయామృతవాహినీపరి
ప్లావితదృష్టి నన్ను సఫలశ్రము జేయక యుండ డెప్పుడే

ఉ॥ అక్షయశేముషీగరిమసంది; ప్రపన్నులకెల్ల శ్రీ మది
ష్టాక్షరిమంత్రమున్గురుని యాజ్ఞ నతిక్రమణంబు జేసి యా
రాక్షసశిక్షకుండయిన రంగని గోపుర మెక్కి చాటు న
ప్రక్షణదక్షుఁడైన యతిరాజును గొల్తు సదా ముదంబునన్॥

సీ॥ శ్రీ మదుభయవేద శీర్ష చింతానము
స్నతపారమార్థికజ్ఞానభరుఁడు
పరపీఠికాపురీ ప్రభు శిరః కోటీర
పీడితపాదాబ్జపీఠియుండు
షట్శాస్త్రవైదుషీ స్తవనీయశేముషీ
ప్రౌఢినిర్జితప్రతివాదిబుధుఁడు

## తిరుమల గుదిమెళ్ళ విప్రవంశాబ్ధి
## కార్తికమాసరాకావిధుండు

గీ॥ శ్రీమదాచార్య పురుషవిశేషవిధృత
బ్రహ్మరథమహాందోళికాభవ్యదండు
డైన వేంకట రంగార్యుఁ డస్మదీయ
గురుపితామహుఁ డబ్ధిజావరుని కరుణ
నాయు రారోగ్య వృద్ధిచే నలరుఁగాత॥

గీ॥ ఉభయ భాషల మాధుర్య ముట్టిపడఁగ
చెప్పిన మల్లెదు ప్రాచీన కవులకేని
ప్రణుతు లొసఁగిరవి హయముఖోపాసనా ప్ర
భావమున నొక్క సత్కృతి వ్రాయుచుంటి॥



# మురళీధరవిలాసము.

## ప్రథమోల్లాసము.

## శ్రీకృతిపతిప్రస్తావన.

శ్రీలసమానవైష్ణవవరేణ్యాగముక్తి పురాగ్రహారదే
వాలయమందు భూమి తనయానహాజస్మ్రులు గొల్లాంస్త్రి
శ్రీలక్ష్మీరాజ్యుడైన రఘుసింహుఁడు "శ్రీకలగొల్లపంశమున"
బాలనఁజేయుఁగాక కరుణాపటుణాలయుఁడౌట నెప్పుడున్ ॥

సీ॥ ప్రాణుల సృష్టించు పంకేజ సంభవుం
డాయుష్యమిచ్చి నిస్తురయుఁగాత
శ్రుతిశిరశ్శ్లాఘ్యుఁడౌ సూర్యనారాయణుం

దారోగ్యమిచ్చి విన్నరయుఁగాత
ఘనదయాకలితయౌ ధనలక్ష్మి గజతుర
గైశ్వర్యమిచ్చి విన్నరయుఁగాత
ప్రార్థనాహృష్టయౌ భారతీసతి విద్య
లన్నింటి నిచ్చివిన్నరయుఁగాత
గీ॥ మీకుఁ గులదైవమై మిమ్ము సాకుచుండు
నెమ్ము కొండల శ్రీ వేంకటేశ్వరుండు
పరమకరుణను నిన్ను గాపాడుఁగాత
సరసులకు వేల్పు గిడ్డి! శ్రీ నరిసిరెడ్డి!॥
సీ॥ ఆంధ్రవాల్మీకివిఖ్యాతిమద్వాసుదా
సాంతరంగికశిష్యులైనవారు
భూదేవతాపదాంభోరుహసందర్శి
తావ్యాజకైంకర్యులైనవారు
సకలదివ్యక్షేత్రసందర్శనోద్భవ
జ్ఞాన విస్ఫాలులైనవారు
ఆరామదేవాలయాదిసంస్థాపన
హర్షభావోద్రేకులైనవారు
గీ॥ సత్యసంగర ప్రీతమును జరుపువారు
స్వకులోచితధర్మాప్తి వరలువారు
గలరొ! యెద్దాప సట్టి చాగంటివారి
పాలెమనుపేరఁ గలదొక పల్లెటూరు॥

సీ॥ కోదండరాముని కోవెల గట్టించె
నెవ్వాఁడు నిర్మలాహీన భక్తి
"నానందదాసనామాంకచారిత్రము"
ప్రచియించె నెవ్వాఁడు రమ్యశైలి
శ్రీమదేకశిలాపురీ రఘూత్తమ ముద్ర
ధరియించె నెవ్వాఁడు తనయురమున
తీర్థయాత్రాస్థలీ దేవతామణులను
సేవించె నెవ్వాఁడు చిత్తమలర
గీ॥ ఆ "మహానందిరెడ్డి" సౌమ్య స్వభావుఁ
డమలమారూరివంశదుగ్ధాబ్ధివిధుఁడు
గుణముచే నాతఁడీ ధరఁ గోటి సేయు
నట్టి ధర్మైక పరులచే నలరియుండు
శ్రీలచాగంటివారిపాలెంబనంగ॥ 4

ఉ॥ ఆపురి కొక్కనాఁడు సరియైనదినంబదిజ్ఞప్తిలేదు గా
సీ; "పదునార్వతేదియు జనేవరు" మాసమయేమొ? గ్రంథ ము
ద్రాపరతన్ గమించి; ప్రమదంబున! జూచితి నూతిలోన సీ
తాపతి దేవళంబుకడ దాసజనావను నెన్నుగొందలన్॥ 5

ఉ॥ అంతట వారలెల్ల రమితాదృతి మీఱఁగ జేరఁ బిల్చి న
న్నెంతయు గౌరవించి వచియింతురె! స్వామి! భవత్పవిత్ర వృ
త్తాంత మటన్న తన్నయవిధంబున కాత్మముదంబునొంది యొ
క్కింత శ్రమంబువాయ మొదలెత్తితి నాకథ యెల్లఁజెప్పగా॥ 6

ఉ॥ ఏనిట జేసదెంచఁ గతమేమొ! వచింతు వినుండు సన్ను రా
మానుజ నామధేయుఁడని యందురు ముక్తి పురాగ్రహార గ్రా
మీణుఁడ వైష్ణవాన్వయుఁడ మేదురశ్రీ తురగాస్య మంత్ర సం
ధానగసంస్కృతాంధ్రకవితారచనామహితప్రసాదుఁడన్॥ 7

గీ॥ అమల "వేదాల" "తట్టా" న్వయాంబురాశి
రాజ "తిరువేంగళార్య" "శ్రీరాఘవార్య"
దేశికద్వయ సత్కృపాదీయమాన
సాహితీ సంప్రదాయ విశారదుండ॥ 8

గీ॥ పంచమోల్లాస కలిత ప్రబంధమొండు
రచన చేసితి మొన్న నిర్వచనమద్ది
ఆఖ్య "మురళీధరవిలాస" మనఁగఁ బరఁగు
గాథ యింతయు స్వకపోల కల్పితంబు॥ 9

ఉ॥ ఆరయ వాసుదాసు మొదలైన కవుల్కవితారసంబు ని
చ్చోఁ; రుచిఁజూపి నారలనుచున్ననియుంటిని దాని మీరు వి
ద్యాధనికావతంసులుగదా యని లోన ముదంబు నొంది నే
చేరితి నీదకే కృతిని స్వీకృతిఁ జేసెడు వానికోసమై॥ 10

ఉ॥ సారమతుల్పెదాసన; ప్రశస్తివహించి: స్వతంత్ర కావ్యమ
న్పేరున వ్రానె; మున్ను కవి " పింగళిసూరన " తత్కవిత్వవా
గ్ధోరణి ముందు నాకవిత "ధూ" యనిపించును గాని; నూత్నగా
థారచనామహోత్సుకత దా నను పీడ దిఁకేమి; సేయుదున్॥ 11

ఉ॥ కాన; మత్కావ్యమాట: నవకల్పితవస్తుకథావిశేషసం
ధానమునందు గాని; కవితా విషయంబునఁగాని నాకు వి
జ్ఞానము చాలదైనను లసత్తురగాననదైవ సత్కృపా
ధీనుఁడ నౌట నీకృతిని ధీరులు మెచ్చ రచింప గల్గితిన్॥ 12

ఉ॥ ధారణ శక్తి గల్గి బహుధా ప్రసరత్కవితాసుధారసో
దారత గల్గి నూతనవిధారచనాగరిమంబు గల్గి శ్రీ
సారము గల్గి దైవత విచారము గల్గి సుసంస్కృతాంధ్ర భా
షారుచి గల్గి మించు కవిచంద్రుఁడు కేవల కల్పనా చమ
త్కారితనుండి విజ్ఞులకు దానొసఁగాదు రసానుభోగమున్॥ 13

ఉ॥ కేవలకల్పనాకథలచే రుచి గల్గనుగాని పూర్వనా
నావిధకావ్యవృత్త రచనావిధి మెప్పును బొందదారయన్
భావకులైన వారలకు వాసనజూచిన పుష్పకంబు నె
త్తావులు గుల్కు నూతనలతాస్తమె మిక్కిలిమోదహేతువౌ॥ 14

ఉ॥ సరస కవిత్వ వైఖరి రసజ్ఞుల సంతస పెట్టఁజాలు సు
స్థిరరసపూర్ణవాక్యఘటనాచణుఁడైన కవీశ్వరుండు దు
ష్కరకవితావిధానమును జెప్పెడు కింకవిరాజుఁ జూడ ని
ర్వురును సమానులన్న సరిపోవునె సామ్యము మెత్తురే బుధుల్॥ 15

మ॥ అర సున్నాలను నిండు సున్నలను కియ్యావళ్ళ దీర్ఘాల ప
ల్లాల గిల్కొత్తులకట్లఁ గొమ్ములను సారస్యప్రథామాటుఁడై

యరయున్నామసఁడైన రెండకవి బుధుండౌ సత్కవీశుండు సు
స్థిర కావ్యోజ్వల భావకల్పన చమత్కారంబె యెంచున్గదా? 16

ఆ॥వె॥ అఖిల జనుల మనము లానందమున నుంప
గోకిలంబు పాయి గూయుచుండఁ
జంప బుద్ధి పుట్టు సహజ శాంతునకైనఁ
గావు కావటంచుఁ గాకిపాయ. 17

ఉ॥ అరయ నుపాసనాబల మహత్వముచేఁ బ్రతిభాప్రకర్షవి
స్ఫురణము గల్గి నైకవిధ సుందరకావ్యములఁబ్రచించు ధీ
గరిమ గలట్టి ప్రాక్కవులకంటె రసోచితరీతి నెన్ని య
క్షరములకన్నిలక్షల నొసంగిన భోజుఁడె వంద్యుఁడౌఁగదా. 18

ఉ॥ కారణమేమనంగ; సవకల్పితయోగ్యరసానుకూలవా
గారమణీయకావ్యవిలసత్కవితామకరందవాహినీ
ధారల మాధురీరుచికిఁదన్మయుఁడౌచు యథోచితంపు స
త్కారములంగపుల్పడిన కష్టమెఱింగిన దాతయౌటచేన్. 19

ఉ॥ అట్టి రసజ్ఞుఁడైన వసుధాధిపుఁడిప్పుడు కంచువాగడా
ల్పట్టి పరీక్షసేసినను వెత్తితనంబగుఁగాని కంటఁ గ
న్పట్టునె వట్టిమాట కవిభాగ్యమదంతటితోడఁబోయె ని
ప్పట్టున నేను సత్కృతుల వ్రాసినమాత్రన లాభమున్నదే. 20

ఉ॥ సరసతగల్గినట్టి యవనీంద్రులు జ్ఞానముగల్గికూడ మ
త్సరమున రోసఁగుందు పరసత్కవిసత్కృతిభావవైఖరీ

గరిమ నెఱుఁగరేరు కలికాలమదిట్టులఁగాఁచుచుండె నె
క్కారణి మదీయసూత్నకృతిగౌరవమెందునొ తోఁచకుండెడిన్.

ఉ॥ అరయ నాకుఁ బూర్వజనురార్జితపుణ్యవిశేషలబ్ధసం
స్కారపరీమళంబుననొ : కాక హయాసన దైవమంత్ర సం
ధారణవల్లనో ? బహుబుధప్రవరార్చనచేతనో ? మహా
ధారగలట్టి సత్కవిత దాఁలభియించె విచిత్రవై ఖరిన్. 22

ఉ॥ కలమును బట్టికొన్నఁదురగాననమంత్రసదానుభావనా
బలమున వ్రాయుచుండుదును భాసురరీతి నిసర్గధోరణీ
లలితములైన పద్యములు లక్షలకొద్ది మతేమిలాభ మీ
కలియుగమందు నేఁబడిన కష్టమెఱింగిన దాతలుండిరే 23

ఉ॥ కాలముకూడ నిద్ది కలికాలముగావున దీనినమ్మగాఁ
జాలరు గాని పూర్వమున సత్కవులందఱుఁగూడ నేమహా
కాళినొ ? పూజనేసి బహుకల్మ'కవిత్వమునంది గొప్ప గ్ర
స్థాలను వ్రాసినారమన నమ్మనవారిది నమ్మకుందురే ?· 24

ఉ॥ అదియునుఁగాక పూర్వకృతులన్నఁ పురాకవులన్న గౌరవా
స్పదములుగాఁగ నెన్నుదురు పండిత పామరులెల్లగూడ న
ద్యుది పరిపాటియయ్యె జగమందున సూత్నకవిత్వమన్న స
ద్ధృదయముగూడఁ గుంటివడు దీనికి హేతువు కాలమేగదా?25

ఉ॥ కాలముగాదు పూర్వకవికావ్యములన్నియు గొప్పగొప్ప భా
వాలకుఁదావలంబులని పల్కెదురా? యది పాటిగాదు సు
శ్రీలు జెలంగునట్టి కవిశేఖరులెన్నటికైన గాని యే
మూలనొ యుందురంచు భవభూతి మహాకవి పల్కెదేదొకో? 26

ఉ॥ కావున నేను జెప్పునది కాలముచేతనె మంచి చెడ్డ సం
భావనఁజేయఁగూడదది పామరపద్ధతి ప్రాజ్ఞుఁడీనవా
చావిషయజ్ఞుఁడై రసవిచారణజేయగలట్టివాడె మే
ధావి, యశస్వి, సత్కవిప్రధానుఁడు, మిక్కిలి వందనీయుడున్. 27

ఉ॥ కాలము మాఱిపోయెఁ గలికాలముచూడఁగ రాసురాను పా
పాలకుఁ దావలంబగుచుఁ బాడయిపోయెను దానధర్మస
త్యాలనఁ దాగుకొన్నవి వృథాశ్రమయౌనుగదా? తలంప నీ
లీల దివానిశంబు మృదురీతిఁ గృతిన్రచియించు టెంతయున్ 28

ఉ॥ రాయలు దాటిపోయె గవిరాజుల భాగ్యపురేఖ మాయమై
పోయెఁ దదీయదివ్యమహిమోన్నతిఁ జాటెడు రాజలోకండుడేఁ
డాయెఁ గవుల్దరిద్రులగుచాశ్రయమెచ్చటలేక లోన హా
హా! యని కుందుటాయెఁ గవులాట పురాకృతకర్మమే సుడీ-

ఉ॥ ధోరణి సంతతంబు హృదిదొర్లుచునుండును వ్రాయబోవ సం
సారపు బాధలేమియును సాగఁగనీయవు యూరకున్న మ

స్తారమరందతుల్యకవసంబును జూచిన యప్పుడెల్ల నే
నారయఁ దీర్పరాని హృదయవ్యథచేతఁ దపించుచుండెడిన్. 30

ఉ॥ ఈగతి జెప్పి నేను ముగియించినపిమ్మట వారలెల్లఁ జే
తోగతి సంతసించి నను దోరపుభక్తి బ్రశంసచేసి మీ
చేగదితప్రబంధమున శేషముగాక వచింపుఁడయ్య యే
భాగము తీసియున్న నొకపై పు కథాస్థితిఁ గొంతచెప్పితిన్. 31

ఉ॥ అంతట వారియందు విమలాత్ముఁడు "వేంకటనర్సిరెడ్డి" నా
స్వంతసమాత్మ రేకొనగ సాగి నమస్కృతిజేసి సామి ? మీ
యంతటి సత్కవీశ్వరుల యాచితులై యిటువచ్చిరన్న మా
కెంతయు మోదమయ్యె ఫలియించెఁ బురాభవపుణ్యమెంతయున్

ఉ॥ స్వామి ! భవత్ప్రణీత కృతిబంధము చారుకవిత్వధోరణీ
ధామము భక్తిబోధకముతద్జ్ఞజనస్పృహణీయదివ్య వా
చామహితంబు పేశలనిసర్గమనోహరభావవైఖరీ
స్థేమము నూత్నకల్పనవిశేషచమత్కృతి వీక్షణీయమున్. 33

గీ॥ కాన, మీకృతి మీతాతగారిపేర
నంకితమొనర్ప మిమ్ముల నడుగుచుంటి
"సప్తసంతానములలోఁ బ్రశస్తిగాంచి
ఖిలముగాకుండునది ధాత్రిఁ గృతియెగాన" 34

వ॥ అనియీరీతి వచించి నాకపుడె స్వీయాగారసీమన్ సద
క్షిణ తాంబూలమునిచ్చి నవ్వుచు స్వవంశీయ ప్రధానంబు నె

ల్లను వ్రాక్రుచ్చుచు వంశవృక్షయుత పత్రంబొండు నాకిచ్చి పో
ష్మని పంపెఁ గలగొట్లవంశజుఁడు లక్ష్మారెడ్డి పుత్రుండాగిఁ.

సీ॥ శ్రీమద్రమానాథ నామమంత్రోపాస
నాధురీణులు పాకనాటిరెడ్లు
సత్రనిర్మాణాది సత్క్రియావిధ సము
న్నతయశస్కులు పాకనాటిరెడ్లు
దారిద్ర్యదేవీ విహారప్రదేశ మా
నవపోషకులు పాకనాటిరెడ్లు
రామాయణాది సద్గ్రంథార్థపరిశీల
నామనస్కులు పాకనాటిరెడ్లు

గీ॥ స్వారాజ్య సామ్రాజ్య సౌభాగ్యపాలనాక
నన్మకుటధారకులు పాకనాటిరెడ్లు
అట్టి శ్రీపాకనాటిరెడ్డ్యన్వయంబు
కలదు పైఁజెప్పినట్టి బాగంటివారి
పాలెమందున సత్కీర్తి భరితమగుచు. 36

గీ॥ అట్టి శ్రీపాకనాటి రేడ్యన్వయమున
గలదు పులిగోళ్ళగోత్ర సంకలితమైన
భవ్యకలగోట్లనామాప్తి వరలుచుండు
వంశమొక్కటి కవి మతిపాత్రమగుచు. 37

ఉ॥ ఆకలగొట్ల వంశమున సంబుధికిందుఁడునాఁజనించె సు
శ్రీకుఁడనంతరెడ్డి మురళీధరదివ్యపదాంబుజాత చిం
తాకలనాపరాయణుఁడు న్యాయపథస్థుఁడు సత్యభాషి సు
శ్లోకి తటాకధర్మవిధిశోభితభాగ్యుఁడు త్యాగభూషుఁడున్. 38

కం॥ పరమతరాన్వయజాతన్
స్ఫురదురుసౌశీల్యధన్య ముత్యాలమ్మన్
కరమనురాగము మీరఁగ
సరయఁగఁబెండ్లాడి సుఖమునందెనతండున్. 39

ఉ॥ వారిసుతుండు నిర్మలినభావుఁడు శ్రీపరదేశిరెడ్డి వి
ద్యారుచిగల్గియుండుటసహార్నిశమెప్డుఁబురాణమేదొ తా
నారయుచుండి కొంచెముగ నర్థముఁగూడపఠింపఁగల్గి దా
పేరుప్రతిష్ఠగాంచె గుణవృద్ధులుమెచ్చగ నెల్లకాలమున్. 40

ఉ॥ అమ్మహనీయభావునకు నాతికళత్రము దివ్యశీల కో
టమ్మ పతివ్రతాతిలక మాడదసత్యము నెన్నఁడైనఁ గో
పమ్మనులేదు పెద్దలగువారిలఁజూచిన గౌరవించు నా
యమ్మకు ముప్వురాత్మభవులాత్మజయొక్కతె చిన్నభార్య రం
గమ్మ నిజాత్మనాథపదకంజయుగంబును సంతతంబు చి
త్తమ్ముననిల్పిభావసముదానొనరించుచుభర్తృభక్తి సీ
తమ్మవిధాన రాజిలిసుతాతిలకంబులగాంచె నిర్వురన్. 41

ఉ॥ ఆపరదేశిరెడ్డి తనయత్రితయంబునఁ బెద్దవాఁడు ని
ర్దిష్టోపుఁతు కోటిరెడ్డి సయసూరి ద్వితీయుఁడు సర్విరెడ్డి శ్రీ
దీపకుఁడద్రిధీరుఁడు తృతీయుఁడు వేంకటరెడ్డి పుత్రి శ్రీ
దాపరలక్ష్మియంచు ప్రథసందిన శ్రీయలివేలమాంబయున్. 42

ఉ॥ ఆపరదేశిరెడ్డి ప్రథమాత్మభవుండగు కోటిరెడ్డిగా
రీ పృథివీతలంబున నహీనయశోధనముస్గణించి దాఁ
దాపము మాయమయ్యె నటువంటి శుభాత్ముని పేరఁ శాశ్వత
స్థాపనఁజేయ నాకృతినొసంగితి వానికిఁ బ్రేమపేర్మినన్. 43

సీ॥ పరమభక్తుండను ప్రథకుఁదార్కాణమీ
యంజనాతనయ దేవాలయంబు
ధార్మికుండనుటకుఁ దార్కాణమలరహ
ధారి ముప్పాళ్ళక్షేత్రప్రతిష్ఠ
దాతృత్వనిధియనఁదార్కాణమగునల
కటువులో నిడురాగిగంజిపోఁత
బహుశాంతుఁడనియెడు ప్రథకుఁదార్కాణ మా
యుద్దెలకొసగిన యోగిరంబు

గీ॥ రసికుఁడనుటకు గొప్పతార్కాణ మిట్టి
కృతిని నీకంకితంబు చేయించుటరయ
బళిర ! మృతజీవులగు యశో భరితులందు
మేటియగుఁగాదె కలగోట్ల కోటిరెడ్డి. 44

సీ॥ వాసుదేవయానాథ భక్తాపతంసవా
తాత్మజపాదసేవాస్పదుండు
శ్రీరాజయోగాఖ్య సిద్ధాంతబోధన
విధిసమాదర్శితావేశభయుఁడు
ధర్మకార్యక్రియాతాత్పర్యసంతోషి
తాశేషజనహృదయాంబుజుండు
స్మితపూర్వభాషణ శ్రీవశీకృతసర్వ
మానవశ్రేణియ మానయశుఁడు

గీ॥ పండితప్రియుండు మధురసంభాషణుండు
శాంతిసుగుణాభిరాముండు సహృదయుండు
శ్రీల చాగంటివారిపాలెం నివాసి
గురువులకు వేల్పుగిద్ది శ్రీకోటిరెడ్డి. 45

శా॥ అన్నా! రెడ్డికులావతంస! మహనీయప్రజ్ఞ! దేవాంశసం
పన్నా! ధన్యుఁడవీవు నాకృతిని సంభావించితింకేమి నీ
యున్నెమంబున మోక్షమేకలుగు నాయుస్గూడఁ జిత్తంబునం
దెన్నన్నంతసముద్యోఁ దావక యశంబీరీతి వ్యాపింపగా. 46

ఉ॥ నాకృతి భక్తిమూలము సనాతనధర్మపరాయణుండ వీ
వేకరణిం గనుంగొనిన నిట్టిప్రయత్నము యోగ్యమేకదా
నీకొరకేమొనేసు నవనీతసమానకవిత్వధార సు
శ్రీకృతి వ్రాసినాద మృదురీతినిఁ కేటికి స్వీకరింపుమా? 47

ఉ॥ నీవిటలేకపోయిసను నీకదియేమికొఱంతలేదు వి
ద్యావిషయజ్ఞ! నీమనుమఁడై చెలువొందెడు సర్శిరెడ్డి యం
దావిమలస్వభావమది యంతయు నచ్చుసగ్రుద్దినట్టు సు
శ్రీవిలసిల్లుచుండఁగ సరే యని సంతసమొందితిన్ మదిన్. 48

ఉ॥ ఆరయ నీవు నాకృతిమహోద్యుతిమీరగ నందితేని మం
దారతరుప్రసూనభరదామములన్నినుఁ బూజచేసి బృం
దారకవారకాంతలు సుధామయవాక్కుల సత్కరించి ప్రే
మారగ గౌఁగిఁలింతల కహో యనిపింతురు సద్యశోనిధీ! 49

ఉ॥ ఈతని ధర్మకార్యముల నెల్లలిఖింపఁప్రబంధమౌనిటీ
వ్రాఁతకె పెర్గిపోయెఁగృతిభారతమంతగఁ గోటిరెడ్డి మున్
వాతతనూజుమీఁదఁ గవివర్యుడొకండు కృతిస్రచింపఁ దా
నాతనికిచ్చె నూటపదియాళ్లను నెంతరసజ్ఞుఁడోగదా. 50

చ॥ చిరునగవెప్పుడోష్ఠపుటసీమనుఁ జిందులుద్రొక్కుచుండు సు
స్థిరనయనంబులెప్పుడు కనజ్జలజంబులనంగనొప్పి దు
ష్పరుషతలేని దృష్టుల ప్రసారముచే వెలుగొందుచుండు నా
సరసునకా "ఫొటో" గనుఁడుచాటుసుసత్యమొ లేక సత్యమో.

ఉ॥ శ్రీలుచెలంగ సర్వరు విశేషముగా నడయాడుచుండు ము
ప్పాళపుగ్రామమందున నెటాసన సత్రముగట్టితీవు చా
ల్పాలును కీనసీకిహపరంబులు రెండునుగల్గెనయ్య మీ
పాలెపుకీర్తి నీవలసఁబ్రాకెఁజుమీ! దిశలన్ సుహృన్మణీ! 53

ఉ॥ అన్నియుఁ జుప్పులేయగును నాఖర"కుమ్మెత"గూడ పువ్వొ చే
మున్నది లాభమందు సుగుణోన్నతిఁజెందు గులాబిపుష్పమే
పన్నెఱపచ్చె సట్లె ధనవంతులమేమని విఱ్ఱవీగు వెం
తన్న లిఁజెందియుండిరటుగానొకఁడైనను నిన్నుఁబోలునే. 54

ఉ॥ అమ్మహితస్వభావుఁడు శుభాత్ముఁయటంచు నుతింపజాలు కో
టమ్మను బెండ్లియాడె ననలామెనటం ద్రుపతిప్రతాసుతే
జమ్మునఁ బుట్టెనంచు నవసానదశాస్థితినందికూడఁ జి
త్తమ్మున భర్తృభావనమెదక్కనెఱుంగదు విష్ణునామమున్.

శా॥ ఆసుశ్లోకుఁడు కోటిరెడ్డి వినయవ్యాపారులన్పుత్రుల
శ్రీసంపన్నుల మువ్వురంగని గతించెన్ వారలే వీరు వా
చాసంతోషిత పద్మనాభుఁడగు లక్ష్మారెడ్డి వేదాంత వి
ద్యాసారజ్ఞుఁడు బాలిరెడ్డి సుగుణుండైనట్టి పర్దేశియున్. 55

శా॥ సారాచారవిచారశీలుఁడగు లక్ష్మారెడ్డి నారాయణో
దార శ్రీచరణాంబుజ ద్వితయచింతాసక్తుడై సల్వురన్
శ్రీరంజిల్లెడు పుత్రులంగనియెవారిన్ రాధికాభర్త పేర్మి
మారన్ రక్షణఁజేయుఁగాక తతభాగ్యంబిచ్చి యెల్లప్పుడున్. 56

—— షష్ఠ్యంతములు. ——

కం॥ ఏతాదృశగుణనిధికిన్
సీతాప్రాణేశపాదసేవారతికిన్

భూతల దైవకృతాశీ
స్స్వతశ్లోకప్రభావపీశ్రీజితదవికస్. 57

కం॥ పావనవారతసూభవ
దేవాలయ ధర్మకార్యదీపిత వితత
శ్రీవైభవ పరితోషిత
భావుసకు రాజయోగ పరిణతమతికిన్. 58

గీ॥ అమల కలగోట్లనామవంశాబ్ధి పూర్ణ
చంద్ర శ్రీకోటిరెడ్డి సౌజన్యనిధికి
సస్వవాయాభివృద్ధిగా నిస్మదీయ
కృతికి గాథావిధాక్రమం బెట్టిదనిన— 59

శ్రీగుడిమెళ్ళవంశమణి శ్రీలపిఠాపుర రాట్సుధా మహా
భాగ ప్రతిష్ఠ్యరంగ గురుబ్రహ్మ రథోత్సవ వైభవంబు శ్రీ
భాగవతోత్తమాశిషమువల్లనొకింత కొంతలేక కొ
న్నాగిన సంతసించి మఱునాఁడు సుఖంబుగ నేఁబరుండితిన్. 61

ఉ. అత్తరి నేదియోయొక మహాపరిణామము చిత్తమందు రే
కెత్తగ మౌనభావమునఁ గొండొకసేపు హయాస్యమంత్ర సం
పత్తి విశేషవైఖరిని భావనచేయుచు నిద్రబోవ లో
కోత్తరపుణ్యశీలులగు కొందఱు శ్రీయుత వైష్ణవోత్తముల్.

ఉ॥ వేకువజామునందుఁ గనుపించిరి వారలు నూర్ధ్వపుండ్రరే
ఖాకమనీయఫాలురు వికస్వరకోమల దివ్యమంగళ
శ్రీకరదేహధారులు శుచిస్మితశోభితులంబుజాక్షమం
త్రాకలనాపరాయణులు తప్తసువర్ణమయాంబరోజ్జ్వలుల్. 62

ఉ॥ హారకిరీటకుండల మహాభరణాది సమస్త రత్నభూ
షారచనామనోహరులు సస్మయస్ఫుటదబ్జపత్రశో
భారమణీయలోచనులు భవ్యమనస్కులు కోటిమన్మథా
కారులు భక్తులందునను కంపవహించెడు సత్త్వమూర్తులున్. 63

ఉ॥ అంతటవారికోమల మహత్తరరూపవిశేషసంపద
త్యంతవిలోకనా పరవశంబునఁ గొండొకసేపు నేను వి
భ్రాంతుఁడనై పదంపడి విభాస్వరతన్మృదుపాదపద్మసీ
మాంతమునందు సాఁగిలియమాంతము వ్రాలినమస్కరించితిన్.

ఉ॥ ఎప్పుడుసుండువారలిట కేమినిమిత్తము వచ్చినారలీ
రిప్పుడుగా ముకుందలసదంశ సముద్భవులౌదురంచు నా
కెప్పుడుదోచుచున్నది యహీనవిశుద్ధచరిత్రులార ! మీ
వచ్చినకారణంబెఱుగవచ్చునె దాస్యుఁడ సాభిలాషుఁడై. 65

ఉ॥ ఆరయుమీరు విష్ణుసుగుణానుభవంబునుజేసి ఘోరసం
సారపయోధిదాటి విరజాసరిదూర్మిసుధావగాహన
శ్రీరమణీయ మంగళశరీరగులౌచు స్వయంప్రభా మహో
దారవిటంకిలోకమునఁ బద్దయునుండెదు నిత్యసూరులా ! 66

ఉ॥ కాక: నిరంతరంబిటఁ గామ్యఫలప్రదయోగవారమ
స్తోకముగానొనర్చి కడుశ్రోత్రియపద్ధతి నుద్ధరించి గం
గాకమలానిలాంకురవికాసిత నాందనకుంజలీనరం
భాకలితాభిరామ్యత మమత్వమునందెదు పుణ్యమూర్తులా ! 67

ఉ॥ లేక : కళిందపర్వతదరీప్రభవద్యమునాతటీగ బృం
దాకమనీయ కాననలతాభవనంబులఁ గోటిమన్మథ
శ్రీకితఁ గుల్కుచున్న మురళీధరు నిత్యనివాసధన్యగో
లోకనివాసతంగరిమరూక్షతనుండెదు గోపవృద్ధులా ! 68

చ॥ పరమపవిత్ర భాగవతపాదసరోజ రజోవిశేష ధూ
సరితశరీరుఁడై తనరు సజ్జనుఁడారయ సన్యజన్మము
స్సరణినిఁజెందఁజాలఁడని సాఁగిలి నేను మీయ దివ్యసుం
దరపదసన్నిధానమున దండముమోడ్చి నమస్కరింపగా. 69

ఉ॥ వారలు తత్క్షణంబున నపారకృపారసపూర్ణనేత్ర పం
కేరుహులై సమీపమునఁ గేలుమొగిడ్చి వసించియున్న శ్రీ
సూరిని సౌఖ్యనింగలియఁ జూచిన నామహనీయుఁ డంతఁ బ్రే
మీరఁగ నన్నుఁ జేరిదరహాసవిశోభితభాషణంబునన్ 70

ఉ॥ ఓయి! కుమార! లెమ్మిఁక నహో! భవదీయపురాజసుష్కృత
స్ఫాయదగణ్యపుణ్య వనవాటిక పూచిఫలించెనయ్య నా
రాయణరూపచిహ్నాల నలంకృత దివ్యశరీరులైన వీ
రే యలనిత్యసూరులని యింపుగఁ బల్కిన సంభ్రమంబునన్.

మ॥ బళిరే! దేవరవారలందరును భాస్వత్కోటి మార్తాండ ప
స్తల తేజస్సమునై జకాంతిగవికస్వత్ఖ్యాతలోకంబునం
దుం శేషాహి సహస్రభోగకృతశయ్యాశాయి నారాయణో
జ్జ్వల పాదార్చన మాచరించెడు సదాపశ్యత్సదాసూరులా! 72

సీ॥ కంఠస్థలీలంబి కమనీయతులసికా
కల్పితమాలికా గంధలహరి
అతసీకుసుమపేశలాప్రాకృతోజ్జ్వల
దివ్యమంగళదేహ దీప్తిభరము
శారదేందుప్రభా సరణివిభాస్వర
ద్వాదశపుండ్రోరుధవళిమంబు
మహనీయతపనీయ మయపీతకోమలాం
బరకాంతివైఖరీ వైభవంబు

గీ॥ మంత్రరత్నానుసంధానమహిమవిచల
దోష్ఠపుటికామనోజ్ఞత్వమో మహాత్మ
లార! మీరలు శ్రీనిత్యసూరులనుచుఁ
జాటుచున్నప్పటికిఁగూడ సంశయంబు
గలిగె దుర్వార ప్రకృతి సంగతుఁడనౌట. 73

చ॥ అరరే! నాదుపురాజనూరచిత పుణ్యాస్ఫారసౌభాగ్య వి
స్ఫురణం బిట్టి విశేషమెచ్చటయినస్వోద్యంబుగా దోక్కా శ్రీ
హరి పాదాంబుజదాసులార! భవదవ్యాజోపకారంబు నె
క్కరణిం దీర్చుదుఁగానిచోఁ దతకృతఘ్నత్వా ప్తిలో గుందనే

ఉ॥ ఓ మహనీయులార! కరుణోజ్జ్వల విష్ణుపదాంబుజాత చిం
తామృదుచిత్తులార! భవదాగమనంబునఁ జేసికాదె నా
ధామము పూతమయ్యెను గృతార్థుఁడనైతి ముదంబుగల్గె దు
స్తామసమంతరించె గతజన్మశుభంబు ఫలించె నెంతయున్. 75

ఉ॥ సారవిచారశీలురగు సజ్జనులెప్పుడుఁగూడఁ జూడ నీ
హారసమానమైన హృదయంబును గల్గినవారలౌట నీ
ష్కారణప్రీతి లోక కలుషస్థితిఁబాపఁగఁజేయుచుందు రా
తీరునఁగాదె మీరలు మదీయగృహంబున కేగుదెంచుటల్. 76

ఉ॥ కాని మహాత్ములార! భవకత్కమపీయ పదాంబుజాతని
ధ్యానమునన్భవాంబునిధి దాటగనోపుదురస్మదాదు లెం

తేని నిరంతరంబు లస దీశ్వరకోమలదివ్యవిగ్రహా
నూనవిలోకనావిధివినోదులదెంతటి ధన్యులోగదా ! ౭౭

ఉ॥ ఆరయ సర్వవేళల మహాత్మ సుదర్శనపాణిశ్రీపదాం
భోరుహసన్నిధానమునఁ బూజలొనర్చుచు మోదమొందు
సూరివరేణ్యులార ! కడుఁజోద్యముగాదె భవత్సమాగమో
దారత దీనికెల్లను బ్రధానవిశేషమదెద్దియోగదా !

ఉ॥ భాగవతోత్తమీయపదపంకజసంతతభావనాఫలం
బా ! గతజన్మపుణ్యపరిపాకవిశేషమ ! దివ్యతీర్థయా
త్రాగమనప్రభావమ ! మురాంతకసేవయ ! హేతువీ మహా
యోగము సంభవించుటకహో కరుణామయులార ! తెల్పరే ! ౭౯

ఉ॥ దాసజనావనోద్ధరణ తజ్జ్ఞులువారెడు భార్గవీమనో
వాసునిదాసులార ! మమువంటి దురాత్ముల నుద్ధరింప నేం
చేసిన పుణ్యులార ! భవచింతలచేతఁ గృశించుచున్న యీ
దాసుని నుద్ధరింపుఁడు సుధారసశీతలవీక్షణంబులన్. ౮౦

ఉ॥ దేవరవారలందరకు దేనినిమిత్తము దివ్యకాంతి సం
భావితమైన చక్రధర పత్తనమున్విడనాడి ఘోరపా
పావిలలోకమందున సదాటనఁ జేయఁగనుత్సహింత్రు బృం
దావనచారిభక్తులకు దాసుఁడువచ్చెనె నేఁడు జ్ఞప్తికిన్. ౮౧

ఉ॥ నేనిటనుండఁగాల నవనీతసమానమనస్కులార ! మీ
తో నను వెంటబెట్టుకొని దోడుకపొండు పరాంగనారుచ

ధ్యానపరీణమహాత్ములను దాపలమౌ కలికాలమందు దు
ర్జ్ఞానత నుంటకంటె నిమిషస్థితిచాలదె సూరిసన్నిధిన్. 82

ఉ॥ పాపము మాలిపోవుట శుభంబులు పెంపువహించుచుంట సం
తాపము లాఁటిపోవుట సుధర్మపరత్వము వృద్ధియౌట దు
ష్కోపము శాంతినొందుటలు గోరినకోర్కెలు సిద్ధిఁగంట ప
ద్మాపతిపాదసేవకుల దర్శనమాత్రముచేతనేకదా! 83

ఉ॥ ఇటనిఁకసుందరఁజాలనని యెన్నివిధంబుల పేరుకొన్న మీ
రిటునటుఁజూచి నవ్వెదరదేటికిఁ జెప్పెడు దోషపుంజ సం
ఘటనము యుష్మదీయ బహుక్రమపదాంబుజ శ్రీవిలోకనా
ర్భటులఁదొలంగుఁగాదె తమవద్దను దోషియు ధన్యుఁడౌఁగదా.

ఉ॥ ఔను శతాపరాధుఁడ మహాత్ములదూషణఁ జేయువాఁడ సుం
తేనియు దాసధర్మమని దీనులకీయఁగలేదు యొక్కసా
రైనను రామ కృష్ణ యను టంతయుమున్నెహుళిక్క దారసం
తానములందునున్న మమతల్విడిపోవఁగఁజాల నెంతయున్ 85

ఉ॥ ఈదృశదోషదూషితుఁడ నెట్లు పవిత్రముకుందలోకసం
పాదనఁజేయ నర్హుఁడని పల్కుననవ్విధిమంటిరా! భవ
త్పాదసరోజపాంసు పరివర్తన ధూసరితోత్తమాంగుఁడ
య్యా దరిఁజేరలేడె కలుషాంబుధిదాటి పునీతచిత్తుఁడై. 86

చ॥ అదియునుఁగాక సర్వవిషయంబులు మీకువిసుంతవాసిశ్రీ
పదనళినద్వయీసతతభావనసంగతదివ్యదృష్టి సం

పదనపగాహితంబులగు భాగవతో త్తములార ! గాన మీ
పదములు పట్టుకొంటి నతపాలకదృష్టి ననుగ్రహింపుఁడీ. 87

ఉ॥ దీనజనావనోద్ధరణ దీక్షవహించిన సూరులార ! మీ
రేనియు నిట్టిదాసుని శుభేక్షణదృష్టి ననుగ్రహింపరే !
హా ! నవనీతమందురె మహాత్ములచి త్తమదేది యింక రా
మానుజుఁడేమిగావలయునంచు మహ త్తరరోదనార్భటిన్ 88

ఉ॥ వారిపవిత్రపాదములపైఁబడి లేవక రోదనార్భటీ
ధారముచేత నల్దిశలు బ్రద్దలుచేయుచునున్న నన్నుఁ బే
ర్మారఁగ నట్టెచూచి విమలాశయుఁడొక్కఁడు లేపనె త్తి మం
దారమరందతుల్య వచనంబుల మెల్లగ బుజ్జగించుచున్. 89

ఉ॥ నాయన ! చింతవెట్టకు మనంబుననీకు శుభంబుగల్గు నా
రాయణపాదపద్మమున హర్నిశముస్సృజియింపుచుండు మే
మీయెడకేగుదెంచఁ గతమేమనఁ జెప్పెద మాలకించవ
య్యా! యిటురమ్మటంచుఁ జెవియందువచించెనుదభ్రహస్యమున్.

ఉ॥ ఈవిషయంబు నెన్నఁటికి నెవ్వరితోడ వచింపకో చిరం
జీవి ! మఱొక్కసంగతి విశేషముమేమిట నిల్వఁజాలమీ
పావనమూ ర్తిగాధ కలిపాపహరంబగుగాన నీవు గౌ
రీవిభుమౌళినిస్రుతసరిద్రయతుల్యకవిత్వధార సం
భావనఁజేసి సత్కృతిగ వ్రాయుమటంచును జెప్పి వెండియున్

ఉ॥ కావునఁ గొంతకాలమిటు కంజదళాయతనేత్రపాద సం
భావనఁ జేయుమద్ది కలిపాపముఁ జేరఁగనీయదో చిరం
జీవి! ముకుంద దివ్యగుణచింతనకంటె దపస్సు యోగదీ
క్షావిధి గొప్పగాదపరజన్మనివృత్తికి నీయుగంబునన్. 92

ఉ॥ అన్నిటికంటె హేయవిషయాదృతినందక శాంతిదాంతి సం
పన్నత నొంది శ్రీగరిమభాసిలు పెద్దల గౌరవించుట
త్యున్నతమైన పద్ధతి మహోజ్జ్వల భక్తి కుమార! గాన నీ
కెన్నఁటికైనఁగాని యిదియేసుమి మిక్కిలి ముఖ్యమీధరన్.

చ॥ అని మఱియేమొ చెప్పుతఱి సంతటనేను మహాసుధాప! దా
సునకొకసంశయంబు కృపజూతురెయంచు వచించుచుండ ని
స్వనగతివారదృశ్యులయి సాగిన దుస్సహతద్వియోగరో
దనమొనరింపభీతిఁ జెయిఁదట్టి సతీమణినిద్రలేపినన్. 94

గీ॥ తక్షణమనిద్రమేల్కొని తత్తరమున
వెదకితి నదెద్దియో పాఱవేసినట్లు
కొంతవడికిద్ది కలయని శాంతి నొంది
దీవివిషయంబు నించుకదెలియగోరి. 95

ఉ॥ ఆమఱునాఁడు నేనొక మహాత్ముని సన్నిధికేగి తత్పురో
ధామమునందుఁ గొంతవడి దండముమాడ్కి నమస్కరించి యో
స్వామి! సుధీమణీ గతనిశాంతమునందొక వింతస్వప్నము
ద్దామగతిల్లభించెనని తద్విధమంతయు విన్నవించితిన్. 96

ఉ॥ అంతటనాబుధుండు తనయా! యిటమూఁడుదినాలనుండి శ్రీ
మంతుని వైదుషీవిషయమాస్యచరిత్రుని వీతిహాపురీ
కాంతసభాసమర్చితునిఁ గౌరవరీతి భజించుచున్న నీ
కింతటి యోగమబ్బుటను నేమివిచిత్రము తత్వమెన్నఁగా. 97

ఉ॥ ఆరయ నీవు దీనివిషయంబున శ్రద్ధవహించియుండి చి
త్కారి కథావిశేషమును సుందరరీతి రచింపుమయ్య ధీ
సారము భావపోషణము శాస్త్రివ్యకవిత్వము కల్పనాచమ
త్కారము తత్కథా విషయధారణ పెంపువహించుచుండు ప
ద్మాకరమణీ హృదీశపదదాసమహాత్ముల దర్శనంబుచే. 98

గీ॥ సత్యమో లేకసత్యమో జరిగినట్టి
దిద్ది, పాఠకు లేమైన నెంచుకొనుఁడు
కలఁడు కలఁడన్న దేవుఁడు కలఁడుగాని
లేడటన్నచో నాతఁడేరీతినుండు. 99

గీ॥ స్వప్నసాక్షాత్కృతోత్తమ భాగవతకృ
పాకటాక్షవీక్షాపరీపాకగరిమఁ
దన్మహాసూరి దివ్యవృత్తాంతమెల్ల
రచనఁజేయుదుననెడి ధైర్యంబుగలిగె. 100

ఉ॥ శ్రీపులిగోళ్ళగోత్ర కలశీజలరాసి మృగాంక! భూమిపు
త్రీపతి నామమంత్రవిమలీకృతమానస! దానకర్ణ! ధై

ర్యాపరమేరుధూత్రి ! సుగుణాస్పద బ్రాహ్మణపోషణైకదీ
క్షా ! పరదేశిరెడ్డి తనయా ! మితభాషణ ! సత్యభాషణా ! 101

ఇది

శ్రీ గుదిమెళ్ళ రామానుజాచార్య విరచిత
మురళీధరవిలాసంబను
నిర్వచనప్రబంధమందు
ప్రథమోల్లాసము.

---

# మురళీధరవిలాసము.

## ద్వితీయోల్లాసము.

కం॥ శ్రీకలగొట్ల కులాంబుధి
రాకానీహారకిరణ ! ప్రథితవితరణా !
లోకారాధ్యచరిత్ర
శ్రీకాంతాదయిత పాదసేవాభరణా! 1

గీ॥ ఎవ్వఁడాసూరి యిచ్చటనేమిచేసి
ముఖ్యమగునట్టి నిత్యవిభూతికేగె
తత్పురంబెద్దియను తత్కథావిశేష
విషయమంతయు వివరింతు వినఁగదయ్య. 2

ఉ॥ ధారణిఁ బుణ్యభూమియని తద్దయుఁ బేరుగడించుకొన్న శ్రీ
భారతఖండమందు నొకపైపున నందపురాగ్రహారమ
న్పేరునఁ బల్లెటూరొకటి నిత్యవిభూతివిధంబుగా సదా
సూరి విరాజమానమయి శోభిలుచుండె విచిత్రవైఖరిన్. 3

ఉ॥ దానిసమీపమందె సతతస్రవదచ్ఛపయఃప్రపూర్ణ కృ
ష్ణానదిపాయయొక్కటిప్రశాంతగతిన్ బ్రవహించుచుండె; పం

దానిలలోలతీరవివిధద్రుమపుష్పగళన్మరందధా
రాసపగంధవాసితతరంగపరస్పరఘర్షణాప్తిచేన్. 4

ఉ॥ ఆలలితాగ్రహారమున సద్భుతశోభఁ జెలంగుగొప్ప దే
వాలయమందె సందుజనతార్తిహరుండగు వేణుపాణి స
త్యాలలనామణీ ప్రణయదాస్యవిధానవిధేయతాప్తిఁగా
బోలు వసించియుంట జనమోహకరస్పృహణీయరూపుఁడై. 5

ఉ॥ శ్రీలకుఁ దావలంబగు కిరీటము శీర్షమునందుఁ గుల్క వ
కార్లికపాళి ఫాలఫల కాంతరసీమఁ జెలంగ దివ్యవం
శీలత కోమలోష్ఠపుటిఁ జెన్నువహింపఁ దదగ్రహారదే
వాలయమందునున్న కమలాక్షునిఁ జూచిన జన్మమున్నదే. 6

ఉ॥ స్ఫీతకృపా సుధాలహరి శీతలకోమలకాంతి దివ్యపా్ర
భాతికబాలభానురుచి వైభవ ఫుల్లసరోజపత్ర శో
భాతతలోచనద్వయ విధాస్వరుఁడౌ మురళీధరుండు చే
యూఁతనొసంగుచుండ సుఖమొందుచునుందురు తత్పురీజనుల్

ఉ॥ మోమున ముద్దునవ్వు జనమోహనమై వెలుగొందుచుండ వ
క్షోమణికాంతిదేహమున శోభిలుచుండ దయా రసంబు దృ
క్సీమఁ జెలంగ వేణువాకకేలఁ దళత్తళలీన సత్యభా
మాపహిళాసమేతుఁడయి మాన్యులఁ బ్రోచుచునుండునాపురిన్.

ఉ॥ ఆతలితస్మితాస్యము మహాత్ములసై నను మోహపెట్టు పా
పాలను రూపుమాపుఁ దొలిబామునఁ జేసినయట్టి గొప్ప పు

ణ్యాలఫలింపఁజేయు హృదయంబునఁ గోరినయట్టి సర్వకా
మ్యాలనొసర్చుచుండు ననుమానములేదిట వేశమేనియుణ్. 9

ఉ॥ అరుణుఁడురాకమున్నె విమలాపగమజ్జన మాచరించి భా
స్వరవిమలోర్ధ్వపుండ్రములఁ జక్కఁగఁదాలిచి మంత్రరత్న వి
స్ఫురదధరోష్ఠులై క్రమిడనూక్తిపఠించుచు నందనూను సు
స్థిరచరణారవింద కలనాదృతిసుందురు తత్పురీజనుల్. 10

ఉ॥ ఆపురిసందరుణ్ భగవదంశసముద్భవు లంబుజాక్ష చిం
తాపరిపక్వభక్తిగుణధన్యులు ద్వాదశసూర్ధ్వపుండ్రరే
ఖాపరిణాహరోషులవికస్వరదేహులు సర్వశాస్త్రవా
చాపరతత్వనిర్ణయవిచారులు శ్రీయుత వైష్ణవోత్తముల్.

ఉ॥ ఆమహనీయశీలుర గృహంబులు నూటికిఁబైననుండెఁ గా
నీ; మకరందబిందు కమనీయ నిరంతరధోరణీ మహో
ద్దామ కవిత్వధారగల ధన్యులుకొందఱు పూర్వమందు వి
ద్యామహితాత్ములౌ ప్రభులయందు వసింపఁగనేగి రెన్నఁడో. 12

ఉ॥ అరయ రసజ్ఞులైన వసుధాధిపచంద్రులు పూర్వమందు సుం
దరసుకుమారదివ్యకవితారచనావిధిశక్తి మత్కవీ
శ్వరులను దోడితెచ్చి తమసన్నిధి నిల్పుచునెప్పుడణ్ మహా
దరణపురస్సరంబగు విధంబునఁ బోషణఁజేయలేదొకో. 13

ఉ॥ నేటికిఁగూడ నచ్చట కనీనము నల్వదియిండ్లుగల్గి యే
నాఁటికి మాసిపోవని సనాతనదివ్యయశస్సు దిక్కుల

న్నాటిలుచుండఁ బాడికిని బంటకు నెట్టి కొఱంతలేక పో
రాటములేక నిత్యసుఖులై వసియింతురు తత్పురీజనుల్. 14

ఉ॥ ఎన్నఁగ పల్లెయూరెయగు నీపురమారసిచూడ దానిలో
కోన్నతవై భవంబు మఱియొక్కపురంబునలేదు భాగ్యసం
పన్నత చిత్తశాంతి శుభవర్తన సర్వకలావిలాస సౌ
భోగ్యస్మృతి ధీవిశాలత మహోజ్వలశక్తి చెలంగునెంతయున్. 15

ఉ॥ హాయినిగొల్పునట్టి విమలాంబుభరాలస కృష్ణవేణి కృ
ష్ణా! యని పిల్చువారలను సత్కృపఁగాచెడు వేణుపాణి దే
వీ! యిఁకెనీవెమాకనిన విశ్వజయంబొసగూర్చు వాణి యా
హా! యటవై భవంబు త్రిదశాలయవాసులకైనఁ గల్గునే?

శా॥ సాయంకాలమరుత్కిశోరకలనాసంపుల్లమల్లీలతా
స్తాయత్కోసుమమంజరీ సముదయ ప్రస్యందిమారందధా
రాయాతోపసువాసనాభరమునన్రంజిల్లు పుష్పద్రుమ
చ్ఛాయావాసతకన్న మిన్నయగునే స్వర్గస్థలీభోగముల్. 17

ఉ॥ అంతములేని శోభ సలరారెడు శాద్వలముల్దినాంత వి
శ్రాంతికిఁ దావలంబులగు చక్కని సైకతభూములున్మన
శ్శాంతినొసర్చునట్టి యదుసత్కులభూషణ వేణుపాణి పా
దాంతికదేశముల్సురలకైనను మోహముఁగల్గఁజేయవే. 18

ఉ॥ పావనమైన మౌనివనవాటికపోలిక నిత్యసూరి సం
సేవితమై స్వయంరుచివిశేషగనిత్యవిభూతిమాడ్కి సం
భావనఁ జేయఁగాఁదగిన భాసురనందపురంబునందు వి
ద్యావినయాది సద్గుణప్రధానతనొప్పెడు కొన్నివంశముల్. 19

ఉ॥ భాసురకీర్తి భాగ్యమున వాటిలుచుండఁగ వానియందు వి
ద్యాసదనోపనామకమహాన్వయమొండు చెలంగుచుండె న
చ్చో ; సకలాగమజ్ఞుఁడును సుందరరూపుఁడు నైష్ఠికుండు వా
చాసరసుండనంగ నొక సాధువుపుట్టె సుధాంశువైఖరిన్. 20

మ॥ సదధీశుండు కలాభిరాముఁడు తమస్సంహర్త సర్వజ్ఞతా
పదకోటీర సమర్చనీయుఁడు జగత్ప్రహ్లాదనోత్కుండు సౌ
ఖ్యదశోభాకరుఁడుల్లసత్కువలయ వ్యామోహి సంభావనా
స్పదుఁడౌ వైష్ణవశేఖరుండు ద్విజరాజఖ్యాతిఁ బెంపొందఁడే.

ఉ॥ ప్రాయము ముప్పదేండ్లకటుపైఁబడియుండదు సర్వశాస్త్ర వా
చాయతనంబు వానిరసనాగ్రము సత్వగుణప్రధానుఁడా
ప్యాయనకారిమూర్తి యుభయాగమశీర్ష ప్రబంధసూక్తి పా
రాయణ పండితుండు నయరాజితశీలి మహానుభావుఁడున్. 22

సీ॥ ప్రతిపదప్రస్యంది ద్రాక్షాసుధారస
భరకాళిదాస కావ్యములఁ జదివె
పండితరాయాది ప్రౌఢకవి కల్పితా
లంకారశాస్త్రమర్మములనెఱిఁగె

కాణాద తర్క విఖ్యాతినానాపూర్వ
పక్ష సిద్ధాంత కల్పనలసరసె
అమల శ్రీపాణినీయాగమభాష్యాంత
పఠనపాఠన పరిపాటినందె

గీ॥ ఇరువదై దేండ్లు మించని యీడునందె
పూర్వసంభవ సంచిత పుణ్యనిచయ
పరిణతిసమేధమాన శోభాప్రపూర్ణ
నిర్మలోదార ధీనవోన్మేషగరిమ. 23

సీ॥ భవ్యగీతాశాస్త్ర భాష్యగంభీరార్థ
పరిశీలనక్రియా పటిమఁ గాంచె
శ్రీభాష్యకోశ విశేషవాగ్ధోరణీ
మాధురీగరిమఁ దన్మయతఁ బసరె
నాలాయిర ప్రబన్ధస్ఫీత శ్రీసూక్తి
సంప్రదాయార్థ విస్మయతనందె
భారత శ్రీభాగవత రామకథా
దికపురాణార్థ బోధకతఁ గనియె

గీ॥ ఇట్టులీతఁడు ముప్పది యేండ్లలోనె
పాణిఁ గస్పట్టు బదరికాఫలముమాడ్కి
వివిధశాస్త్రార్థవాచన విషయములను
గనియెనాచార్య సత్కృపాకలనఁ జేసి

సీ॥ ఉభయకర్ణములందునుజ్వలశ్రీగల
యొంటిరాపోగులజంటమెరయ
ముఖమునందున జనమోహనకరమైన
శుభోర్ధ్వపుండ్రంబు సొగసుతొలుక
అంసభాగమునందు నతిపాండుయజ్ఞోప
వీతసూత్రప్రభల్ వెలయుచుండ
సర్వాంగములయందుఁ జందనాగరుదివ్య
కస్తూరికాలేప కలనమెరయ

తే॥గీ॥ బంధురానామికాంగులి స్వర్ణదర్భ
నిర్మితోర్మిక కాంతుల నీనుచుండఁ
జూచువారల కంటికి శోభగలుగఁ
జేయునావైష్ణవాన్వయశేఖరుండు. 25

సీ॥ మూర్తియా ! పురుషుల మోహపెట్టగఁజాలు
భవ్యసౌందర్యవిభ్రాజితంబు
పాండిత్యమా ! మహాపండితశాస్త్రార్థ
వాదనసిద్ధాంతపక్షకరము
కవనమా ! తౌరగకంఠనిరంతరో
పాసనాప్రాప్తిసంప్రాపితంబు
వంశమా ! శ్రీవైష్ణవ ప్రసిద్ధోత్తమ
విద్యాసదననామ విలసితంబు

తే॥గీ॥ ధనముధాన్యము ధేను బృందములు పాడి
పంటమొదలైన భాగ్యముల్ పరిఢవిల్ల
సన్నివేశలసనుకూలయైనసతిని
గూడిగార్హస్థ్యధర్మమున్ గొలుచుచుండె. 26

గీ॥ అసలు మురళీధరాచార్యులనెడు పేరు
పిన్నపెద్దలు మురళిగాఁ బిలుచుచుండ్రు
అరయ మురళీధరాచార్యులనుటకంటె
మురళి ముళీధరుండన ముద్దుగాదె. 27

గీ॥ గీతనుపదేశమునుజేసె కీర్తిగన్న
శౌరికాచార్యుడనియెడు పేరులేదె ?
కనుక మురళీధరాచార్యులనుటయందు
సంశయింపంగఁబనిలేదు సరసులార ! 28

చ॥ ప్రవరుఁడుగూఁడ బూర్వమొకపాటునస్వర్గపథూటికాహతా
స్వపసుచిచూచుకాహతిని బంకిలుఁడయ్యెనుగాని యీమహా
శివి కంటువంటి యోగమెటఁగన్నడ దట్టి మహానుభావుఁడీ
యుపనిజనించుటన్న జననాంతరపుం దితఁదేమిచేసెనో. 29

చ॥ ప్రతిదినమందు నాతఁడు దివాకరసారథి రాకమున్నె ని
ర్గతరుచితారకల్గగన రంగమునందుఁజెలంగునప్పుడా
యుతమలయానిలాంకుర విహారచలద్బహుకాక్షిణభంగ సం
హతితతిజాయమానవిసదార్భటి మేల్కొను సంభ్రమంబునన్.

ఉ॥ వేచి పవిత్రకృష్ణలహరీచల దంబుకణప్రశాంతక
ర్యోచితవాతపోతకలనోన్నతసౌఖ్యముచేత విస్ఫుట
ల్లోచనముప్రేయఁడై క్షణముతోరపుభక్తి మనంబునందు ధీ
గోచరుఁడైన నందసుతుఁ గొల్చి పదంపడి శిష్యయుక్తుఁడై. 31

సీ॥ ప్రాచీనతోయావిభాస్వర కృష్ణాన
దీప్రవాహమునందుఁ దీర్థమాడి
పార్వణేందుప్రభా పాండురద్వాదశ
కమోర్ధ్వపుండ్రరేఖలను దాల్చి
మత్తభాస్కరశత్రు మందేహనాశకృ
త్సంధ్యాదికర్మ నిష్ఠలనొనర్చి
స్నాయ దష్టాదశాధ్యాయ గీతాశాస్త్ర
పారాయణాసక్తి పరతనుండి

గీ॥ ఆశ్రయించిన శిష్యుల కమితదయను
భాష్యభగవద్విషయముల పాఠములను
దర్కపాణినీయాది శాస్త్రములఁ జెప్పి
కల్యశేషము నీరీతిఁ గడుపునతఁడు. 33

ఉ॥ తాండవకృష్ణమూర్తి కులదైవతపాటను భక్తి-వనో
ద్దండతఁగొంతకాలమవధానితపూజనొనర్చి తీక్ష్ణమా
ర్తాండకరావఘాతముల ధాటికినోలుచు ద్వారసీమయం
దుంటను తోడసాపడఁగ నుత్తమభాగవతోత్తమాప్తిదై. 34

సీ॥ కరతలామలకంబు కరణిఁదత్త్వజ్ఞాన
మందిన శ్రీయాము నార్యుఁడేమొ?
అల బ్రహ్మసూత్రమునకు భాష్యమువ్రాసి
ప్రథగాన్న యతిసార్వభౌముఁడేమొ?
షట్శాస్త్రవిషయకసారజ్ఞుడైకవి
శ్రీఁగల్గు శ్రీవత్సచిహ్నుఁడేమొ
రంగరాజకటాక్ష లబ్ధవిద్యాస్ఫూర్తిఁ
జెలువొందు శ్రీవిష్ణుచిత్తుఁడేమొ

గీ॥ అనుచుఁ దర్కింతురతఁడు మహోరుధార
గలుగు వాచాప్రచార శ్రీకౌశలమున
వివిధశాస్త్రార్థ సిద్ధాంత విషయములను
జెప్పువేళలనచ్చోటఁ జేరుబుధులు. 35

గీ॥ అమ్మహాత్మువి సతిని రాధమ్మయంద్రు
ప్రియమిరువదిరెండు సంవత్సరములు
పుడమిమూర్తిభవించిన పుణ్యరాశి
భర్తనోచిననోములు పంటయామె. 36

గీ॥ పుటమువేసిన బంగారు బొమ్మపగిది
బహుతపంబునఁ బడసిన ఫలముమాడ్కిఁ
బుడమిఁగన్పట్టురత్నాలమూటవోలె
నరయఁ జెలువారు మురళి యర్ధాంగిరాధ. 37

గీ॥ అంచమొలిచెడు పర్వపుఁజందమామ
గూడ మోముకు సాటిగాఁ జోఁడటన్నఁ
కర్ణములదాక వ్యాపించి కాంతులీను
కన్నుఁగవకేమి సామ్యంబు కలదు జగతి. 39

గీ॥ భర్త మురళీధరుండు తద్భార్యరాధ
నందపురికాపురంబు కృష్ణుఁడును దాపు
ఈసమావేశముంజూడ బృందనున్న
వారికాకృష్ణులన్న విభ్రాంతిగలుగు. 40

ఉ॥ అంతటవారలిర్వురు హృదంతరమందున నెట్టికల్మషం
బింతయు లేక సౌఖ్యమునసీగతినుండఁగ నొక్కపుత్త్రికా
సంతతిగల్గె నాతనయ చక్కఁదనంబిదమిత్థమంచు సి
ద్ధాంతముఁజేసి చెప్పఁగ బదంబులు చాలవు వాఙ్మయంబునన్.

ఉ॥ ఆరయనెంతచూచిన నహాయనిపించెడు ముద్దుమోము పా
ల్గారెడు లేఁతచెక్కులు తిలప్రసవంబననొప్పు నాసవి
స్ఫారిసతమ్మిరేకులన నందముఁజిందెడు కన్నుఁదోయి బం
గారపువన్నె మేనురుచి గల్గి క్రమంబుగ సప్తవర్షయై. 42

గీ॥ పరిణయోచితయయ్యె నీ బాలగాథ
యంతయును దురీయోల్లాసమందుఁ లిదప
వ్రాయఁబోయెదఁగావునఁ బ్రస్తుతంబు
తద్విశేషము వివరింపఁదలఁపనైతి. 43

గీ॥ అంటనీక మనమయంబుగ సౌఖ్య
మవ్యగార్హస్థ్య ఫలభోగనిర్విహారార్య
ములను నెట్టిరాజులందియుఁ జెందనీక
రుక్మిణీయుఁ గోపస్త్రీలనుభవించె. 11

ఉ॥ శ్రీయుత కోటిరెడ్డి మురళీధర విస్ఫురకటాక్షలబ్ధస
న్న్యాయ మహోపదేశవిదితాద్భుతచరిత్ర! ముకుందగానవి
ద్యాయత పాదపద్మభజనాతి మనోహర! ప్రస్ఫుటప్రతా
స్థాయిమనఃస్ఫుట వైభవ! వివేకమనీష! పవిత్రభావనా! 15

శ్రీ గుదిమెళ్ళ రామానుజాచార్య ప్రణీత

మురళీధరవిలాసంబను

నిర్వచన ప్రబంధమందు

ద్వితీయాశ్వాసము.

# మురళీధర విలాసము.

## ద్వితీయోల్లాసము.

కం॥ శ్రీమద్వాఙ్మయ ప్రతిష్ఠిత
ధామా! విద్యాభిరామ! ధర్మారామా!
ధీమద్వైదుర రసితా
సీమాంతర్వాణివాగ్విశేషోద్దామా!

ఉ॥ మార్గశిరోఽభిధానమున మాసము దాయఁగ వచ్చెనంత నే
మార్గమునందుఁ జూచినఁ బ్రమోదముగ సస్యపులక్ష్మిస్వప్రభా
సర్గశిర స్స్థిరాటనము నాట్యము సల్పుచునుండె ధాప్రజా
వర్గము సంతసించెఁ బరిపక్వము దెంచెను పౌష్యమాసమున్. 2

చ॥ పొలమునఁ గోఁతవెల్లటలఁ బూర్తినిఁ జేసి క్రమక్రమంబు కు
ప్పల నొకచో నమర్చి బలిదాఘను నూర్చఁగ సంశయింప "రా
శిలు" కొరకై "జవాను" గృహసీము" లగాలగి "చేయ భీతి చే
దలు తడిసేల కళ్ళముల దత్తరబిత్తరజేసిరాయెడన్. 3

ఉ॥ పొలముననప్పుడే జనుపమొల్కలు కొంచెము పైకిలేచె బ
బ్బులివలెవచ్చి హేమవలి మూతులు మేతలు వాళ్ళ్రేళ్ళ ప్ర

ద్దలుగ నొసర్చెగొందఱకు దానికిఁదోడు తుషారసార ప
గ్గలమయి వేపుచుండె రవికాంతికిఁ దీక్ష్ణతతగ్గ నాయెడన్. 4

గీ॥ వరధనూరాశి సూర్యుండు వరలియుంట
"మార్గళి" వ్రతంబు ప్రారంభమహిమసంచె
అతిశయించెను చలిబాధ కాగలేక
ధనువుపోలిక వంగిరి మనుజులెల్ల. 5

సీ॥ సతతప్రవర్ధిమా సారశీకరసమా
సంగజడీకృత సస్యలక్ష్మి
సస్యలక్ష్మీ సమీక్షాప్రమోదప్రౌఢి
పరవశస్వాంత భూస్వామిగణము
భూస్వామిగణప్రేమ పూర్వకార్పితధాన్య
సంపత్తితుష్ట యాచకజనంబు
తుష్టయాచక జనారోష మోదాలాప
కలనాహతస్వక క్షామగరిమ

గీ॥ గలుగు శ్రీపౌష్యమాస సంక్రాంతిలక్ష్మి
ప్రతిగృహంబున వేంచేసి వరలియుండఁ
దాడిపంటలు మొదలైన భాగ్యములకు
సరయనేలాటి కొఱఁతలేదయ్యె ధరణి. 6

ఉ॥ బాలమయూఖమాలిరుచి భాసిలు గుమ్మడిపూలు పాటల
శ్రీలసఁ దావలంబులయి చెన్నువహించెను బంతిపూలు వా

చాలమదద్విరేఫపటి సంహతిఁగుల్కుగులాబిచెట్ల తేఁ
బూచు మనోహరంబులయి మగ్గులఁజేసె సమస్తజీవులన్. ౭

ఉ॥ వేసవజామునందుఁ గడు వేడుకమేల్కొని బాలికల్మహా
నీకలనాసవార్ద్రి కమనీయశిరోగళబద్ధరాంకవ
శ్రీకడుఁగుల్కుచుండఁ బసు చేలనుబూచిన బంతిపూల శో
భాకరమైన గేహముల ప్రాంగణమందునసుంచి రత్తఱిన్. ౮

ఉ॥ గుమ్మడిపూలుదెచ్చి మఱికొందఱుబాలికలావుపేడ గొ
బ్బెమ్మలు చేసిదండముగపెట్టి చిత్రములైనముగ్గులం
దిమ్ముగఁబెట్టి వానిపయిఁ దక్కుసుమంబులఁగ్రుచ్చి స్వీయగే
హమ్ములముందు భాగమునసద్భుతవైఖరినుంచి రయ్యెడన్. ౯

ఉ॥ స్నానముచేసెనో చలికి సంశయమొందుచు మానెనో! హిమా
ధీనము కాలమౌటఁగడుఁ దెల్లని పుండ్రముదిద్ది యొక్కసా
తాని శిరఃప్రదేశమునఁ దక్కల నీనెడు రాగిపాత్రతో
నానిగమాంతవిస్మృతుల హాయిగఁబాడుచు వచ్చెవీథినిన్. ౧౦

సీ॥ పరిపప్పుసార్విశ్వ బంతులఁబోలెడు
కర్షకార్భకులతే గాలిపాట
యంబురబుజముపైఁ దాల్చి వీథులయందుఁ
దైతిక్కలాడు సాతానిపాట
సద్భక్తి "మార్గశి" జరుపుస్వాములయింట
హాయిగామ్రోగు సన్నాయిపాట

ద్వారసీమలరంగవల్లికర్దిద్దెచు
కాంతలఁ ముద్దు సంక్రాంతిపాట
గీ॥ లసదుషశ్చరదనిలాంబురస్వనముఁ
గలయుచు దిగంతములఁ బ్రాకి గారవమున
గణగణేనెను బౌష్య సంక్రాంతిరమణ
బళిర! ప్రాపీన కాలశోభాసమృద్ధి. 11

మ॥ హలికంఠింబులు మధ్యలోనదల బాజారంబు లాటానమం
టలవై పద్యాలుపెట్టుచున్ వెగడునానందంబులోనంది కే
కలనల్లంతననున్న వారిఁ జలిరాగన్ బిల్చుచున్ జుట్టుప్ర
క్కలనితంతులయిమోఁగియుండిరి చలద్గాత్రాధరోష్ఠార్భటిన్. 12

శా॥ ఆసంక్రాంతిదినంబులన్ మురళి స్వీయాగారసీమన్ ఘన
ర్మాసారంభముఁ జేసె వానిదగు శ్రీమద్ద్రావిడామ్నాయ వా
చాసంగీతము భక్తితత్పరత యిష్టాగోష్ఠి శాస్త్రార్థ చ
ర్యాసౌలభ్యము వాగతీతము తదీయారాధనార్భాటమున్. 13

చ॥ తెలతెలవాఱునప్పటికె దివ్యతరోల్లసదూర్ధ్వపుండ్ర రే
ఖలు ముఖమందుఁ గల్గ సుమకల్పితమాలలు శీర్షమందు శో
భలనలరారుచుండ నిజవత్సమునందు సుగంధవాసన
ల్మలయుచునుండఁ దద్భవనమందు వసింతుమనస్వాములందరున్

ఉ॥ ఆయనఘాత్మునింటను నిశాంతపువేళ వినంగవచ్చు స
న్నాయిరవంబు మద్దెల ధణంధణమ్రోత ప్రచండసూక్తి పా

రాయణ దివ్యగానము బరాజనమంగళగీతిరీతి నా
రాయణనామకీర్తన పరస్పరశాస్త్రవచోవిలాసముల్. 15

ఉ॥ పాలు సుగంధవస్తువులు దాడిముపప్పులు ద్రాక్షపండ్లు మి
ర్యాలు ఘృతంబు చక్కెరయు నాదిగఁ జేర్చిన పొంగలి ప్రసా
దాల సువాసనార్భటికిఁ దన్మయులౌచుఁ బ్రబంధగాన గో
ష్ఠీలసమున్వయింతురు విశేషము స్వాములు తద్గృహంబునన్.

ఉ॥ శ్రీవిలసత్పవిత్రమురళీధరగేహ వినిస్సర“త్తిరు
ప్పావు” ప్రబంధదివ్యతరపాశురగాన నినాదమానిశాం
తావిరళ ప్రచారమరుదంబరవీచికలందు లీనమై
పోవును మెల్లమెల్లనెటఁ బోవునొ జాడఁ దెలుంగరెవ్వరున్. 17

ఉ॥ “నాయకనాయి” పాశురమునాటిదినంబు విశేషమౌట రా
రాయె మహోత్సవపుదెపరై నను గ్రొత్తగనందరింపఁగా
సేయదెద కంచునామురళీవిధి భావనచిత్తమందుఁ బెం
పాయెనువర్క హేతువగు నాత్మమహోదయుఁ డూహఁజేసినన్, 18

ఉ॥ వేదవనాముసందుఁ గనువెల్గుసఁ గాదులకాయువేళ శి
ర్ణాకృతి సూర్ధ్వపుండ్రము లలాటమునందున గోచరింప శో
భాకరయజ్ఞసూత్రవలయంబొక కర్ణమునందువేర్చిల వి
ద్యాకర మోముసంచలర నామురళీధరగేహసీమను. 19

ఉ॥ జేరెను పొంపుఁ దొక్కుడుఁడు శిష్యునిగూడుక శిష్యుఁడన్న బం
గారపుపన్నె మేనువడిఁ గ్రాలుచునుండెను మాటలందు మా

క్వీరుచు లూరుచుండెను నదేపనిఁజూడఁగ బుద్ధిపుట్టు సా
ధారణమైన మానవుఁడితండని తోఁచఁదు వేషభాషలన్. 20

గీ॥ అరయ "నాయఘనాయి" పాశురమునాఁడె
యప్రయత్నంబుగా నట నవతరించెఁ
బెట్టె పెన్నిధి దొరికిన పేదమాడ్కి
మిగుల ముదమొందె నాగృహమేధి మదిని. 21

గీ॥ భార్యతోఁగూడి బంగారు పళ్ళెరమునఁ
బద్మహాగత దివ్యపాదములఁ గడిగి
స్వప్రవరఁజెప్పి పిదప సాష్టాంగదండ
పన్న మస్కృతిజేసి సప్రశ్రయముగ. 22

ఉ॥ అమలతరస్వభావ ! భవదాగమనంబుననేఁడు సుప్రభా
తము భవదీయ భవ్యసవిధంబునఁ బావనమయ్యె నాడు జ
న్మము విలసత్త్వదీయచరణాన్వయసంస్థితి ధన్యమయ్యె గే
హము సకలార్థసిద్ధి విమలాత్మ సమాగతిచేతనేఁగదా ! 21

ఉ॥ స్వామి పవిత్రభావన ! భవాదృశభాగవతోత్తమాగతి
స్థేమమునం గృహస్థుల కశేషశుభంబులు సంభవించుఁగా
దే ! మహినప్రయత్నముగఁ దీర్థులరాక సమస్త తీర్థయా
త్రామహిమంబుకంటె బహుభాగణనీయము తథ్యమెన్నఁగా

ఉ॥ పాపము మీరు దీర్ఘమగు పర్యటనంబునుజేసి గొప్ప స
న్తాపముఁజెందినట్టుల గనంబడుచుంటిరి దేనిఁగూర్చి మీ

రీపగిదిఁ బ్రయాణమొనరించుట లింటను దల్లిదండ్రులం
డయ్యా ! పరితాపమొంది హృదయంబున మిక్కుటమై చెదరెదే.

గీ॥ అయ్య ! నాకునొక సంశయంబు గలదు
దానిఁ దీర్పఁగ మిమ్ముఁ బ్రార్థనమొనర్తు
యుష్మదాకారమును జూడ నాకుగని
ముఖ్యగార్హపత్య మై ముఖ్యము గానిపించు. 26

ఉ॥ దేహమునందు యౌవనమదించుక తగ్గవ యింతలోన మీ
కైహికభోగ్యవస్తువులయందు విరక్తిజనింపనేల పై
వాహికధర్మమేల విడిపించితె సంసృతిబంధమందు వ్యా
మోహమువీడి యాత్రలకు బోవుటయే ఫరఁ బూరుషార్థమా !

గీ॥ ఇట్టిదగుఁ బ్రాయమునఁ దమకీవిరక్తి
గలుగుటన్న మహాశ్చర్యకరము స్వామి !
ప్రాయమందున నెటువంటివాఁడు గూడ
విషయభోగానుభూతికి వెగటుపడునె, 28

ఉ॥ ఎన్నిదినాలనుండి యిట నీవిధిఁ ద్రిమ్మరుచుంట యెందుకే
మున్నది ? దివ్యదేశములకున్న మహత్వమదేమి ? సర్వవి
ద్యోన్నతలౌ మహాత్ములెటనుండిరి వారినిఁ జూచినారె వి
ద్యున్నత ! వారుమీరలు వివాదములాడిరె శాస్త్రచర్చలన్. 29

ఉ॥ భాసురశీల ! యుష్మదతిపావనపాదసరోజపాంసువి
న్యాసవిశేషమబ్బిన గృహస్థులకేమి కొఱంతయుండు న

య్యా! సకలాగమార్థవిదులయ్యును యుక్తవయస్సునందు స
న్న్యాసవిధానమునంట హృదయంబున నాకెనలేని బాధనూ. 30

ఉ|| ఆరయ రూపురేఖలఁ బొగంటెను పాపము తైలబిందుసం
స్కారములేక వెంట్రుకలు చారుతవీడెను శ్మశ్రువల్లికా
భారము పెర్గిపోయె మృదుపాదయుగంబు కఠోరమార్గసం
చారితఁ గందిపోయెఁ గనఁజాలను దేవ! భవత్తనూస్థితిన్. 31

చ|| అరయ గృహస్థుఁడౌ జనుఁ డహర్నిశమిత్రుల తల్లిఁదండ్రి సో
దరసుతదారల న్విడచి తాపసవృత్తిని దివ్యదేశసం
చరణముఁ జేయవచ్చునె? విశాలకలావిషయజ్ఞ! చిత్రమీ
కరణి విరక్తినొందుటకుఁ గారణమున్ గృపసేయవేదెదన్. 32

ఉ|| ఈసుకుమారదేహుఁ డెవఁ డేటికి మిమ్ముల వెంటనంటె వా
చాసరసత్వమీక్షణవిశాలత గాత్రమృదుత్వరేఖ వి
ద్యాసరణిప్రవేశమిదియంతయుఁ జూడఁగ వింతగొల్పు శి
ష్యుఁడనే మహాత్మ! తమసంగతినెల్ల ననుగ్రహింతురే. 33

గీ|| అనుచుఁ గరములుమోడ్చి గృహవ్రతుండు
పలుక నభ్యాగతుండు వ్యాకులతఁ జెంది
దీర్ఘనిశ్వాసకలన వాతెఱ దపింప
పెంచిమంచివచోరీతి మారుపలికె. 34

ఉ|| నాయన! పిన్నవాఁడవయినప్పటికైనను బుద్ధిశాలి వీ
హార్యియమునందుఁ జూడ నిటువంటి సనాతనధర్మనిష్ఠ శ్రీ

దాయకమైవెలుంగు నిజధర్మమునుండి తొలంగనట్టి వాఁ
డాయతిసౌఖ్యమొందును భయావహమౌఁ బరధర్మమెన్నఁగా.

ఉ॥ శ్రీరమణీప్రియుండు సరసీరుహనేత్రుఁడు చక్రపాణి పం
డాయ సరోజసంభవసుధాకరమౌళి సురేంద్రముఖ్య బృ
న్దారక సేవ్యమానచరణద్వయుఁడీరుఁడు కోటిమన్మథా
కారుఁడు ప్రోచుఁగాతఁ గలకాలము నిన్మురళీ ! శుభస్థితిన్. 36

చ॥ సరసుఁడ వద్భుతప్రతిభఁ జాలినవాఁడవు పండితుండ వీ
వరయఁగరానియట్టి విషయం బొకటున్నదె ? లోకమందును
స్తరతరగాథవిసుల వినంగఁగుతూహలముంచుఁగాని యో
మురళీ ! మదీయ దుఃఖపరిపూరితగాథ వినంగనేమియో. 37

చ॥ ఎవనిపురాజనుష్కృతము లెట్టిదొ యెవ్వఁడెఱుంగజాలు నీ
యవనితలంబునందు నెవఁడైనను బ్రాగ్భవకర్మరీతి సం
భవమును జెంది పాపశుభభావనచేత మెలంగుచుండు హా
యెవనికి నెవ్వఁడయ్యు నిజమెన్నఁగ సర్వము చిత్రమేగదా?

ఉ॥ పుట్టినవెంటనే కడకు బొట్టునునైతము గోయకుండఁ బో
ర్వెట్టుచునున్నఁగాని సుతప్రేమను బాదక ! నాసురుండె స
న్మట్టి ! నిశీథమందున నొకానొకచోటఁ బరిత్యజించె మీ
రిట్టిదినత్యపూరమని యెన్నుదురేమొ ? యథార్థమే బడీ. 39

ఉ॥ దీనదశావిపన్నులకు దేవుఁడు దిక్కనుజూపుచుండుఁ గా
దేని ప్రపంచమంతయు సదేవిధినిల్వఁగ నోపుఁ గుక్షిసం

తాన మరణ్యపక్షి వృషదంతరభేకము పుట్టసర్ప మం
భోనిధి మత్స్యమెట్లు తమపొట్టను పూన్చునతండు లేనిచో. 10

ఉ॥ ఆయెడ నొక్కనాఁడు తనయప్రతిపత్తిని బెట్టనైతి గా
సే: యటనుండనాదె మననేమియునుచ్చటిపోయినాడ భ
ద్రాయుతమూర్తియైన యొక రర్ష్టినియొద్దకు రుగ్గురుండు వి
ద్యాయుతమంతుగానఁ గళలన్నిటఁ జెందితి నానసేర్పునూ. 11

ఉ॥ దారుణఁ జెప్పనే విధివిధానము తప్పదు తప్పదెన్నఁ డేఁ
మూరఁ గనన్నఁ జూచిన మహాత్ముఁడు దుర్భరసన్నిపాతరు
గ్భారముచేత బాధపడి ప్రాణములన్విడనాడె హా విరా
ధారుఁడనైతి సంతతబహూధా విలపించిన లాభమున్నదే! 12

ఉ॥ ప్రాయముమీద వింత తిరిఁ బైబడియుండెను బంధుసర్గ మే
మాయెను జాడలేదు గురుసన్న నిరంతరుజాప్తి నేల పా
లాయె నికేమిచేయఁదగునయ్యా! తదాదిగ సీపివాస సీ
యాయెడఁ దిగ్గుమీఱ జఠరిహాస్త్రపు మేగితిఁ దేవసంబురన్. 13

ఉ॥ భ్రమితిపసి నాగ్గునాళ్ళ భగవంతుని ధ్యానము సేయుచుండ సం
తతము భవాంబురాశిఁ బడి తగ్గుచుముగ్గుసలోటఁ జూడ నా
మతిపడి నచ్చుకున్నది కుమార! తపర్థమె పెండ్లియాడు సం
గతి గననైతి నేనొక బికారిని నావలెనుండవచ్చునే. 14

ఉ॥ ఘటములు శాశ్వతంబులిలఁ గావున జ్ఞానముగల్గువ్యక్తి రే
పటివిషయంబులన్కారము బాపనఁ జేయఁ దలంచునే మదిన్

దిటముగనమ్మి సంతతము దేవని ద్రిమ్మరుచుంటి నిట్టి సం
ఘటనమొనర్పఁ జాల హరిగాక పరాక్రముఁడు శక్తుఁడౌనొకో?

ఉ॥ కావున దేహమందు మమకారము నాకణుమాత్రమైన లే
దో విమలస్వభావ! సుగుణోజ్జ్వలుఁడైన రథాంగపాణి సం
భావనకన్న నన్యముగభావనలేదు సమస్తతీర్థయా
త్రావిధిఁజేసివచ్చితిని దాటెను నేటికి ద్వాదశాబ్దముల్. 46

మ॥ అరయన్నల్పదియేండ్లు నాకిపుడు డాయన్వచ్చె నానామహీ
శ్వరసంస్థానములందుఁ బండితులతో శాస్త్రార్థముల్ జేసితె
ల్లరు మెచ్చంగ సురాసురక్షుభితవారాఁరాశికల్లోలభీ
కర ఘుంఘుంనినదార్భటీతులిత వాగ్ధారాప్రచారంబునన్.

గీ॥ ఈచిరంజీవి శిష్యుఁడహీనకళల
మంచిపాండిత్య సంపదమించినాఁడు
ఇతనికిని నాకుఁ గోటిలబ్బెండిలోన
సఖ్యమేర్పడె నదిహతాత్సంభవంబు.

చ॥ ఇతఁడు తదాదినుండియును నెంతయు భక్తి భజించుచుండె సం
తతమెడఁబాయఁజాలఁ డొక దైవము పోలిక నన్నుఁజూచు నా
కతనదివానిశంబుఁగడు గాసిలుచుండె నహా! పురాజను
ష్కృత ప్రణయానుబంధ మదిత్రెంపగఁరానిది జీవకోటికిన్.
చ॥ జగతి దివాకరాగతికె సంతసమొందును పంకజంబు చం
ద్రగతికె మోదమొందుఁగుముదంబు నవీనపయోదమాలికా

విగళితవాఃకణంబులకై వేడుకఁజెందును చాతకంబరె
న్నఁగనిది యేమియేనళినాభుఁడు దక్క నెఱుంగదెవ్వఁడున్

ఉ॥ కావున లోకమందు జనకాండమదాత్మైక వ్యక్తినెంతొ సం
భావనఁ జేయుచుండు నటువంటి పరిస్థితికిప్పుడీ చిరం
జీవియె లక్ష్యభూతుఁడు స్వజీవితమందు సిగంబుఁ జూడ నా
కే వినియోగపర్చె నదియేసుమి నాదు చరిత్రమంతయున్.

చ॥ అరయఁగనిప్పుడేను తుహినాద్రిని వీడి క్రమక్రమంబు ప
స్తరిపురికేగి విస్మృతిఁ గనంబడు సుస్తిరదివ్యదేశసం
చరణమొనర్చుచున్ విధివశంబున నిచ్చటఁ జేరినాఁడ నో
మురళి! భవత్సపర్యలకు మోదమునందితి దైవసాక్షిగా. 52

ఉ॥ అంతటనాగృహస్థుఁ డమితాదరణంబునఁ గొంతవాని వృ
త్తాంతము నాత్మమెచ్చుచు మహాశయ! సర్వవిశేషశాస్త్ర సి
ద్ధాంతమెఱుంగు మీకొరులు ధర్మముఁ జెప్పెడివారె గాని నా
స్వాంతము చెప్పుమంచుఁ ద్వరసల్పఁగఁ జెప్పకతప్పదయ్యెఁగా

ఉ॥ స్వామి! గృహస్థధర్మమె ప్రశస్తమటంచు వచించుచుంద్రు వి
ద్యామహనీయులైన తమయంతటిపెద్దలు తద్విధంబుఁగా
దా మొనరింపకున్న నిది ధర్మమె? కాని వివాహదీక్షఁ గై
కోమిము వేఁడుచుంటి నొనగూడిననేను చరింతునెంతయున్.

గీ॥ కనకపల్లి సమాఖ్యచేఁ గాంచుచున్న
నాటిమాత్రైన మీకర్పణంబుఁ జేయ.

దలచితిని కీనికన్యధాత్వంబులేదు
లెంచు నాజన్మమెట్టు దరించునింక. 55

గీ॥ పేర్మి "సధ్యాగతస్స్వయం విష్ణు" వనెడి
భక్తి నారాధనముఁ జేయవలదె స్వామి
అరియమీరలు సంతసమందిరేని
సకలశుభములు సద్దాన జరుగుమాకు. 56

ఉ॥ కాన మహాత్మ! లోకమున గౌరవకారణమైన కన్యకా
దానముకంటె వేరొకవిధంబగు దానములేదు మీరు వి
ద్యానిధులచ్చవర్తనులు దాసుని భాగ్యమహో! కుమారి; ప్రా
చీనపు జన్మకాలమునఁ జేసినపుణ్యమదెంతదోగదా! 57

ఉ॥ మీరలుసంశయింపకుఁ డమేయము మీప్రతిభావిశేష సం
భారము నాతనూభవ భవాదృశయోగ్యవరానులబ్ధి చే
కూరిన ధన్యయో యిచటఁగూడిన భావుకయోగసిద్ధి కె
వ్వారలు సంతసింపరనివార్యముదైవవిధానమెంతయుఁ. 58

ఉ॥ బాలికపల్లెటూరు జనవాసినిమోటను గల్లలన్న నే
రీలగనుండునో తెలియలేదు సతంబు ముకుందచింతనా
లోలత సంచరించును దురూహలకచ్చటఁ దావులేదు స
చ్ఛీల! దయాత్మ! నాతనయ! స్వీకరణీయ నిజంబిదంతయుఁ.

ఉ॥ ద్వాపరమేల మీకిఁక మదాత్మజ కిప్పటి కష్టవర్షము
ల్దాపున కేగుదెంచెను గరగ్రహణోచితయౌట నెద్దియుం

వోఁపక చిత్తమందున నదొక్కవిధంబుననుండ నింతలో
శ్రీపతివోలె మీరిటకుఁ జేరితిరిట్టివె దైవయోగముల్. 60

గీ॥ అన్యథా స్వామి ! మీరు మాటాడవలదు
లెందు నామాటవినుఁడు మీరేమదీయ
వరకుమారికి యోగ్యులౌ వరులటన్న
విని మహాశ్చర్య భావనావేశుఁడగుచు. 61

ఉ॥ పల్కెననవ్వి యాపరమభాగవతోత్తముఁడంత ముదఁ బెం
పెక్కన కూర్మినిట్లనె సహీసచరిత్ర ! వివాహమాడఁగా
మక్కువపోయి నేఁటికిరమారమి ద్వాదశవత్సరంబు లిం
కెక్కడి సౌఖ్యమిప్పుడిఁక నేమివివాహము సప్పుఁబాటుగా. 62

ఉ॥ ఏవిధినాకు నీతనయ నీయఁగఁజాలుదు వాస్తిపాస్తులా
లేవు వయస్సు రూపముసరే ! యికఁజెప్పఁగనేల శైశవ
శ్రీవిలసిల్లు బిడ్డనిటుచేసిన లోకము నివ్వీపోదె ! యో
పాపనశీల ! యేటికెటువంటి శుభంబులు పిచ్చివానికిన్. 63

గీ॥ చిల్లిగవ్వైనఁ గడకు నాచేతలేదు
తలనుదాచుట కెచ్చోటఁ దావులేదు
కుడుచుటకు వేళకింతయు గూడులేదు
యేటికొదవినపెండ్లి నాకేలసుఖము. 63

ఉ॥ కావున ; నాయనా ! సుఖముగావలెనంచెదఁ గోర్కెలేమ స
స్నివిధినుండనిమ్ము ననునేటికి రొంపనిద్రోయఁజూతు వే

పోవిధిఁ గాలచక్రమున దొర్లెను జీవితమార్గమంతయుఁ గా
నీ; విధియోగమున్న నదిసేయను నాకెనలంఘ్యమేగదా ?

గీ॥ అంతనీరీతి నందియు నంతనట్లు
పలుకుచున్నట్టి నూతనాత్యాగగతునకు
మురళి ! యంజలి నొనరించి పుణ్యశీల !
విధివిధానము నెవఁడు విప్పింపఁగలఁడు. 66

ఉ॥ ఆరయమీకుచూడఁగ మహాత్ములటంచును నాకుఁదోఁచెఁ జే
కూరెను దైవయోగ మొనఁగూడెను బుత్రికిఁ బెండ్లియుఁచు లో
నో ! రమణీయశీల ! ముదమొంది సుబద్ధమతెత్తునంటి రా
ధారమణుంపు సాక్షియిది తప్పనెరుంగ మరొక్కభావము.

ఉ॥ కాపున దైవనిర్ణయము గాదనఁబోపునె నాకుమార్తె క
య్యా! పరినిర్ణయంబు పరమాత్ముఁడె చేసెనటంచుఁదోఁచె మీ
రీవిధినేసుదేర సిరియింటికివచ్చెడినన్న వద్దు పో
పో వలదంచు గెంటు నరుపోలికఁజేయుట ధర్మమానరో ? 68

చ॥ అరియునుగారయొక్క విషయంబుమహాత్మ! జగంబునంతఁగూ
పదుఁడు పవిత్రితంబు నెదఁగోరునుగాని ధనంబునెంచఁడి
య్యది కులహీనుఁడై తనరునట్టి త్మాణాదుఁడు చేయునేమొ నా
పది విషతుల్యమైన ధనమెప్పుడదేవిధనిల్వఁగల్గునే ? 69

గీ॥ మహితవంశంబునందు జన్మమునుజెంది
భవ్యవిద్యలుచదివిన వరగృహస్థు

వరుని యోగ్యతాయోగ్యతా సరణిఁ జూచి
కన్యకాదానమొనరించుఁగాదె సామి. 70

గీ॥ బహుళ ప్రణయానుబంధ సౌభాగ్యగరిమ
నుల్లసిల్లెడు దంపతులున్నచోట
దీనదశఁ గొల్పు దారిద్ర్యదేవి దొలఁగి
కిరము ధనధాన్యభోగభాగ్యములు వరలు. 71

ఉ॥ వరుఁడదియెంతసౌమ్యుఁడగువైచినఁ బేర్మినిఁ జూచుచున్నఁ గిం
కరణిమెలంగుతుష్టినిసంతసమొందఁగఁ జాలునే ? సుధీ
వరవిమలచంద్ర ! భవ్యగుణభాస్వరశీల పతివ్రతత్వయు
స్ఫురదనురాగబంధమునె చూతురుగాని ధనంబునెంతురే ? 72

ఉ॥ కాన; మహాత్మ ! నిశ్చయముగాఁ దమకేవిధినైనఁ గన్యకా
దానముఁ జేయనుంటి నిదితప్పదు నన్ను ననుగ్రహించి యి
ద్దానికి సమ్మతింప బహుధామిము వేఁడుచునుంటి రెండుకృ
ష్ణానది దాపులోఁ గలదు స్నానముఁ జేయుఁడు మీరుశిష్యుఁడున్.

గీ॥ అరయగోదావివాహపర్యంతమిచట
శిష్యుతోఁ గూడ మీరు వేంచేసియుండు
డనుచుఁ బ్రార్థింపనతఁడు మారాడకుండ
శిష్యుతోఁ గూడి కృష్ణకుఁ జేరెనంత. 74

గీ॥ వజ్రమునకంటె నొకవేళ పరుషతరము
కుసుమమునకంటె నొకవేళ కోమలంబు.

వసుధ లోకోత్తరుండైనవాని హృదయ
మెప్పుడేరీతినుండునో యెవ్వఁడెఱుఁగు. 78

ఉ॥ శ్రీకరపాకనాటి కులశేఖర! ధీమదనంతరెడ్డి పౌ
త్రా! కమలామనోహరపదద్వయ సేవనలబ్ధదివ్య వి
ద్యాకర! రాజయోగ విషయప్రతిపాదనదక్ష! కోటిరె
డ్డీ! రమణీయధామసుహృదింద్రసమావృతిబద్ధకంకణా! 76

ఇది

శ్రీ గుడిమెళ్ళ రామానుజాచార్య విరచిత
మురళీధరవిలాసంబను నిర్వచన ప్రబంధమందు
తృతీయోల్లాసము

---

# మురళీధరవిలాసము.

## తురీయోల్లాసము.

కం॥ భారత భాగవతార్థ వి
చారా! శరదిందుకాంతి సన్నిభసుయశః
పూరా! వాసక భూభృ
ద్ధీరా! శ్రీకోటిరెడ్డి! దివ్యశరీరా! 1

గీ॥ రాధికా మురళీధరప్రణయ ఫలము
శ్రీకనకపల్లి యనుపేరఁ జెలఁగుచుండుఁ
బ్రాయమెన్నఁగ నెనిమిదివత్సరములె
గాని పదియేండ్ల బాలిక కరణినుండు. 2

గీ॥ నాలుగైదేండ్లు వచ్చిననాఁటనుండి
నందసూనుఁడటన్న నానందమొందు
ఎట్టుగలిగెను హరియందు నిట్టిప్రేమ
గతభవంబునగోపిక గానియెడల. 3

గీ॥ పూర్వజన్మంబునందున పూర్వభక్తి
నందసూనునిభర్తగా నొందఁగోరి

స్వీయదైవముకంటఁ గన్పించువఱకుఁ
తపముఁజేసిన యొకగొప్పతపస్విరాలొ ?
గాక యేదైననొక శాపగరిమకతనఁ
బుడమి వెలసిన రాధికామూర్తియేమొ
వేక బహువల్లభుండైన కృష్ణుమీఁద
నలగి యీరీతి జన్మమునందినట్టి
మానవతియగు సత్యభామయగునేమొ ?
అదియుఁగాదేనిఁ గృష్ణునియందుఁ దనకుఁ
గలుగు భక్తిని బ్రకటింపఁదలఁచి పుడమి
జననమొందిన రుక్మిణీసాధ్వియేమొ
కృష్ణున ధరామృతంబున తృష్ణదీఱ
ననుభవించిన యలవాటు ననుసరించి
మగిడి పుట్టిన గోపికా మహిళయేమొ
పూర్వమే మౌనియోజన మోహనాంగుఁ
డైన శ్రీకృష్ణుఁడందగాఁడనుచుఁ దలఁచి
స్త్రీ స్వరూపాన సాక్షాత్కరించెనేమొ
అట్లుగాకున్న లేఁబ్రాయమందె యామె
కిట్టి ప్రణయము కృష్ణుపై నేలగలుగు. 4

గీ॥ చిదుమఁబాల్గారు చెక్కులఁ జెలఁగుచుండు
ప్రాయమదియేద ప్రణయానుబంధమేద

సర్వమును జూడగా మహైశ్వర్యకరము
దేపుఁ డొసరించు చిత్రంబుఁ దెలియఁగలమె. 5

గీ॥ ఈవిధంబుగఁ గృష్ణునే హృదయనాథు
గాఁదలంచుచుఁ దత్ప్రతిగరిమనుండ
నింతలో సప్తవర్షము లేగదెంచెఁ
గనకవల్లికి వైవాహకళయు నొప్పె. 6

కం॥ అంతట బొమ్మల పండుగ
యింతులకెంతేనిఁ బ్రమదమేర్పడవచ్చెన్
గంతులు వైచుచు బాలిక
లంతట బొమ్మలనుబెట్టిరమితస్ఫూర్తిన్. 7

చ॥ అరయ సహోదబాలలు గృహాగతులైన నిజాత్మనాథులం
గరమనురాగసౌరభవికస్వరమానసలై తదీయ సుం
దరముఖదర్శనార్థము వృథాగమనాగమనాతిరేకవి
స్ఫురణమొనర్చుచుందిరఱచూపులవారికి హాయిఁగొల్పుచున్, 8

చ॥ అరయ దినాంత సూర్యకిరణాంకురపాటల దివ్యదీప్తి సు
న్దరసయనోష్ఠనాసలయి నవ్యకలాపచలన్మణిప్రభా
పరిచితకంఠలై శ్రవణభాసురకుండల క్రమకాంతి వి
స్ఫురితకపోలలై సతులు చూడఁగనొప్పిరి సాంధ్యవేళలన్. 9

ఉ॥ శ్రీకలితంబులై సకలదృష్టిమనోలలితంబులైన లో
లాకులు కర్ణభాగములలాస్యమొనర్పఁగ వక్రకుంతలా

నీకము ఫాలమందుఁగడునీటుగఁ గుల్కుచునుండ సాంధ్యవే
లాకమనీయ వీధులకులాసగ వత్తురు బాలికమణుల్. 10

సీ॥ విరిసిన చేమంతి విరులదండలఁగుల్కు
నవవేణిపిరుఁదుల నాట్యమాడ
లలితసాయంశోభఁ దళుకులీనెడుకుండ
లముల చంచలతగండములఁగులుక
బహు మృదుత్వముచేతవరలు పట్టుపుఁజీరె
సరిగంచులేగాలిదొరలుచుండ
బంగారు కుంకమ బరిణె కాంతులు తళ్కు
చేతుల కొకవింత చెలువుమీర

గీ॥ పసుపుఁ బూఁతలు పాదాల వరలుచుండ
నొసట కుంకుమ సొగసుల పసఁజెలంగ
రాజవీధులయందు విలాసగమన
ములను బ్రతియింటఁ బేరంటములకుఁబోవు
చుండ్రు ముగ్ధలు సాంధ్యవిస్ఫూర్తివేళ. 11

ఉ॥ ఆసమయానఁ దన్నుఁదనయయ్యగృహీతుడైన యొక్క స
న్యాసికొసంగి పెండిలి యొనర్పఁదలంచెనటంచుఁ జింతచే
గాసిలి రాధకూఁతుకొరుఁగానక మెల్లన వేణుపాణి వేం
చేసిన దేవళంబునకుఁ జేరి నుతించు నుండె నీవిధిన్. 12

ఉ॥ భో! జగదేకమోహనకరోజ్జ్వలరూప విశాల! సత్కృపా
భ్రాజితశీల! భక్తజనపాలనలోల! దయాలవాల! యా
రాజవనాగ్రకేళి! సురరాజ శిరస్తట రత్నకాంతి నీ
రాజితదివ్యపాదకమలద్యుతిలీల! నమో నమోస్తుతే! 12

ఉ॥ పుట్టిన నాటినుండి జనమోహన రూపుడవైన నిన్నుఁ జే
బట్టగ గోరి సంతతము భావన నేయుచునుంటి భైష్మిఁ జే
పట్టిన రీతి సన్నుతి కృపాగరిమంబునఁ గావవేమె? న
న్నట్టడిపెట్టనేకిదియె గౌరవమయ్యెనె; నందనందనా! 13

మ॥ నవనీతంబును జున్నుమాదిగను దిన్నన్నీకుఁ గాఠిన్య మె
ట్టి విధిన్ సంభవమయ్యె నయ్య! యిటుఁ గట్టైగాని; ప్రాణంబు నీ
నవిధంబందును నిల్పి యుండెగద కృష్ణా! నన్నుఁ జేకొమ్మ నేఁ
డెవఁడో: త్రైర్థికుఁడంట శిష్యుఁడను దా నేతెంచె మాయింటికిన్.

మ॥ తెలియన్ మీసము గడ్డమున్నెరసెఁ జత్వారింశదబ్దంబు లే
కలసెన్ లాచిన డాయవచ్చెఁ గడపున్ గానైనలేదంట హా
మెలగన్ జేసెను కొంపలేదఁట సరే; మేనజ్జరాభార దు
ష్కల జూపట్టుచునుండెనేపగిదిఁ దత్సంబంధ మెంతున్ ప్రభూ॥

ఉ॥ మాపటితోడ నాగురుని "మార్గశి" దీక్షసమాప్తమౌను తే
పే; పరిపూర్ణమోదమునఁ బెద్దప్రయత్నముఁ జేయుచుండె గో
దా పరమాత్ములిర్వురకుఁ దిప్పక పెండ్లినొనర్పునాఁడె రా
ధాపతి! నన్నొసంగనఁట దారినిఁ బోయెడు పిచ్చివానికిన్. 16

ఉ॥ శ్రీయుతమైె సమస్తజనసేవితమై శ్రితలోకమంగళా
ధాయకమై మనోహరసుధాకరబింబసమానమై శ్రుతి
ధ్యేయమై చెలంగు భవదీయముఖంబును జూచి గోపికా
నాయక! నిన్నె నాహృదయనాథునిగాఁగ దలంచితింజుమీ. 17

ఉ॥ పంచముఁబట్టి ప్రాణములఁ బాయుము నేవిధినైనఁ గాని స
న్మంచితగానసిద్ధనిపుణయుంబును జేసినఁ విద్యమిద్ది నా
గొంతును గోయునే? మునలివానికి నిచ్చి యుంచుఁడు దేవ! నీ
వింతటి మోసగాఁడని యెంచఁగనైతిని నంచనంచనా! 18

ఉ॥ పాపనిలీల! పూర్వమొక బ్రాహ్మణపుణ్యుఁడు చెప్పినట్టి భై
ష్మీవచనప్రసంగమున మిక్కిలి సంతసమొంది వెంటనే
దేవిగ దొంగిలించితివదేవిధమిప్పుడుగాక నేస్వయం
భావనఁ జేయుచుంటి నను భార్యగఁ జేకొనవేమిహేతువో! 19

ఉ॥ వెంటను వచ్చు బిడ్డగనుపింపకరాథకవంతఁగుంది పే
రంటముకేగెనోయని పురంబున నెల్లెడఁజూచి చూచిదాఁ
గంటను నీరువెట్టుచునెవారెక కృష్ణునియొద్దకేగి త
న్మంటపసీమనిల్వఁగఁ గనంటవె పుత్రిక ధ్యానమగ్నమై. 20

గీ॥ ఈవిధంబుగఁ గృష్ణుని యెదుటనిలచి
ధ్యాన మొనరించు పుత్రిక నరసి రాధ
పటమునను వ్రాయబడినట్టి ప్రతిమమాడ్కి
క్షణము కదలక నట్టె నిశ్చలతనుండె. 21

ఉ॥ అత్తరి నేదియో యొక మహాపరిణామము చిత్తమందు రే
కెత్తఁగఁ గొంతసేపటికి కూఁతురు దాపునకేగి మెల్లఁ జై
కెత్తి కవుంగిలించి ముఖమెత్తి కనుంగవనీరు కొంగుతో
నొత్తి శిరంబుమీఁద ముదమొప్పఁగ ముద్దిడి చేసి యిట్లనున్.

ఉ॥ భాసుర రూపుఁడైన భగవంతుని పాదములందు నీమనో
న్యాసము గల్గినట్టు చెవులారఁగ వింటిని తల్లి! నాకు సం
తోసము గల్గె నెటుఁ గమి నూతనప్రాయమునందె యీదృశా
భ్యాసము దెట్లు గల్గె నిటువంటిది మౌనులకైనఁ గల్గునే! 23

ఉ॥ కావున నీవు లోకమునఁ గ్రమచరిత్రవు దేవునిట్టు సం
భావనఁ జేయు మానసము పొల్పడు నాకు తదీయ దివ్యసు
శ్రీవిలసిల్లుమాడ్కిఁ బ్రసరింపకయుంటినిఁ గాన తల్లి నీ
పావనమాలిమున్ననను న్వర్తవు లెమ్మిక తత్త్వమెన్నఁగా! 24

ఉ॥ మానసమందు నీవు పతిమాడ్కిఁ గృష్ణునిఁ గోరినట్టు నా
కైనను జెప్పకుండ హృదయంబున దాఁచితి విన్నవాళ్ళు నేఁ
డేని నెఱుంగనౌనె? యిపుడిక్కడ కే నరుదెంచకున్న నిన్
దానముఁ జేయఁబూనెగద తండ్రి యొకానొక పుణ్యమూర్తికిన్.

చ॥ అదియునుగాక తల్లి పరమాత్ముఁడుఁగూడ మనుష్యరూపసం
పదను జెలంగి భక్తజనవాంఛితమున్ నెఱవేర్చుచుండు నే
నిది గనుగొన్న నేఁడు హరియే యిటు వచ్చినవాఁడటంచు నా
హృదయము చెప్పుచుండెఁ గరమెన్నఁగ నియ్యది సత్యమేసుమీ,

ఉ॥ ఆరయఁ బూర్వమందు విమలాత్ములు కొందఱరణ్యమందు ల
క్ష్మీరమణాంఘ్రియుగ్మమును జిత్తమునందుననిల్పి భక్తి పెం
పార భజించుచుండ భగవంతుడు వారికి వేలువేల స్వా
రాజ్యముఁ జూపి లిప్తపదియు కామ్యములన్నియు వేర్పులేదొకో? 27

ఉ॥ వానిని జూచుచున్న భగవంతునిఁ జూచిన యట్టియందుఁ డి
ల్లి! నిజమెన్న సమ్ముఖవారెవా భవజ్జనటుండు కిస్వకా
దాస మొసర్చి మీకనుచుఁ పథ్యముఁ జెప్పిన మాటలేక కృ
ష్ణానదిఁ జేరెనారయఁ సనందనమేనును నేటిపేగతిన్. 26

శా॥ ఆకృష్ణాదిక సైనికాంగములకుం దాయంబోవ; లోకోత్తర
శ్రీకర్ణేజనపాదలాంఛనల సందేశాదివిశేషంబులో
నాకంటస్సుపించెనంచునని కాంతాపాదవిన్యాసరీ
త్యాప్రేమిత్వము గోచరించె నిఁక నేలా! వారె రాధాహరుల్. 27

ఉ॥ ఆమ్నుపపాద చిహ్నములయందు హలాంచిత వజ్రచక్రస
త్ప్రముఖరంబులైన వరరేఖలు గాన్పి తదీయపాదవా
సిమలయందు స్పష్టముగఁ జెన్నువహింపఁగఁ గాంచితమ్మరా
ధాముకళీధరధ్వజము తప్పదు వారలటంచు నమ్మితిన్. 30

ఉ॥ అప్పటినుండి దీని విషయంబును నీకు సవిస్తరంబుగాఁ
జెప్పఁగఁబూనియుంటిఁ గటి చిత్రము దేమియు చెట్టిల్లి! నా
కెప్పటికప్పుడే మఱవదేర్పడియుండును దైవమాయగా
నొప్పను బాదఁగాని యెదయున్న యథాస్థితిఁ జెప్పుచుండునే? 31

ఉ॥ ఇంకను సంశయించెదవదేటికి నీవు కుమారి! తెమ్మి నా
వంకకు వీరమ్ము చూపుమిటువైపున సుందరమోము దృష్టి నీ
వంకకుఁ జేర్చియుంచెను వివాహవిధానమునందు నిన్ను ని
శ్చింతగ స్వీకరించుట విచారమునందున సందియింపుమా? 32

మ॥ అదిగో! చూడుము సంభ్రమా; నవవిధ్వాంతోజ్జ్వ సౌభాగ్య సం
పద నెన్నట్టి ప్రియుఁడు హ్యావంతిరిభసన్నాగ్నిభూమావనీ
స్ఫుట నిశ్వాస పరంపరాహతినిరస్త శ్రీకవేభారత
చ్ఛటనిష్క్రాంతనపూర్వరాగ్రమహిత దీక్షన్మాచుచుండెన్గదే ? 33

చ॥ వెలవెలబాఱు దృష్టినిమిషంబునఁ గన్పడుచుండెనే దె ? నీ
కలనెఱపుందుహాస కిరణాంకురముల్! యటంచుఁ దల్లి యం
గలి నటుమాపుచుండ నటఁ "గూ"యనికూసెను మావిచెట్లగా
మ్మలనయియున్న కోయిల సుమోహనపుఁ గంఠము నెత్తియానన.

ఉ॥ అదిగో ? యుషస్స్ఫురితిభ్వనియు హాయిగవీసు లడాయవచ్చె సం
ద్రఁ ఒడవుసేయునేల నలకంజదళాక్షుఁడె యిట్టిరూపు సం
స్తుతిమునఁటాని గేహమున ముంగిటఁ దొచ్చెను నీదువున్నా సం
శయసనుమానమేటికిఁ గుమారి మనంబె ప్రమాణమెయ్యెదన్. 35

ఉ॥ నెమ్మిక సంశయింపకు శరీరముపోలిక మొత్తనైన దే
హమ్మున నొప్పునట్టిపరమాత్ముఁడె భాగవతోత్తముండు రా
ధమ్మయె వానిశిష్యుఁడు యథార్థము నావచనంబు తెమ్ము రా
రమ్ము కుమారి! తైర్థికకరగ్రహణంబును సమ్మతింపుమా ?

ఉ॥ ఆరయఁ దండ్రిమాటకెదురాడఁగఁ గూడదుగాన నెమ్మి సా
ధారణమానవుండయినఁ దద్విధినుండును. యమ్మహాత్ముఁడ
మ్మా! రమణీయవేషమును మాటొనరించి విహారిమూర్తి రా
ధారమునుండెవచ్చెనని తద్దదలంపుము నీవు మేలగున్. 37

కం॥ అనియీవిధమునఁ బలికిన
జననికి దుఃఖంబు సంతసంబును దానా
నసమునఁ జూపక మెల్లన
జనియెనచటనుండి మాతృసహితగ సంతన్. 38

ఉ॥ అంతటవారలిర్వురు మహాత్ముఁడు కృష్ణుని మందిరాంతర
ప్రాంతమునుండి వెల్వలికివచ్చినతోడనె పూర్వభావసం
బంతయు భ్రంశమయ్యెఁ బరమాత్ముఁడు తద్విధిఁ జేసెనేమొ వా
రంతట నింటికేగి యట నారయ నీగతినుండె వింతగా. 39

ఉ॥ వచ్చిన తైర్థికుండు గృహభర్తకు నీవిధిఁ జెప్పుచుండె నో
సచ్చరితా! స్వభావమున సాధువు నాప్రియ శిష్యుఁడన్న న
స్వచ్చపు భక్తిమీఱఁగ నహర్నిశమున్భజియించుచుండె నే
వెచ్చటనైన నొక్కసుతసీతనికెన్మ్రదివెట్టఁ జూడుమా! 40

ఉ॥ ప్రాయముచూడ నిర్వదికిఁ బైఁబడియుండదు చూచువారి హా
ప్యాయనకారిపీనిలసదాకృతి తర్కము పాణినీయమా
హాయనునట్లు పాఠముల సద్భృతరీతి వచింపఁ గల్గు న
య్యా! యిటువంటివానిని గృహస్థునిఁ జేయుట ధర్మమేగదా!

ఉ॥ తల్లియుఁ దండ్రియుం గురువు దైవమునేనని నమ్మి భక్తిరా
జిల్లఁగ దివ్యదేశపరిశీలనఁ జేసెడు వేళలందు నా
యుల్లము సంతసింప శ్రమకోర్చి మహోత్తమ సేవజేసె నా
వల్లనదొక్క సౌఖ్యమును పాపమెఱుంగడితండు నేఁటికిన్. 42

ఉ॥ కావున నీవునెట్టిశ్రమకైనను నోర్చి భ్రమించి యీచిరం
జీవికిఁగూడఁ బెండిలిని జేయుము నీసుత పెండ్లిలోనె యో
పావనశీల! యోగ్యుడగు పండితుఁడెన్నఁడుగూడ నన్యసం
ధావన కార్యమందుఁ బలుపాట్లనుచెంది కృతార్థుఁడౌగదా! 43

చ॥ నలువది యేండ్లుగల్గినను నాకెవివాహము నాతుకాంక్ష యు
జ్జ్వలతఁజెలంగుచుండ విలసన్నవయౌవనవైఖరీప్రభా
సులలితదేహుఁడై కరము శోభిలుచుండెను నిట్టివానికే
కలఁగనుగొన్నఁగాని శుభకార్యముఁజేయఁగ బుద్ధిపుట్టదే! 44

ఉ॥ ఆరయ నంతమీదట గృహస్థుఁడు తత్తదుదాహృతార్థ గం
భీరతకెంతయోజనిత విభ్రముఁడై యటఁ గొంతసేపు కిం
సారివిలాసమా? యిదియటంచు మనంబునఁజింతనేసి జో
హారులొనర్చి మెల్లనిటులాదరమొప్పఁగఁ బల్కెవానితోన్. 45

ఉ॥ స్వామి! మహానుభావ! తమవైఖరిఁజూడఁగ రానురాను రా
ధామురళీధరస్వయమె తప్పదుమీరలటంచు నామన
స్సీమఁ జెలంగుచుండె నొకచిత్రఁపు గోర్కె యదార్థమౌనొ కా
దో? మరిచెప్పలేను మదిదోఁచదు నాకిది యేమిటైనదిన్. 46

ఉ॥ పుట్టినవెంటనే డకు బొడ్డునునైతము కోయకుండఁ బో
ర్వెట్టుచునున్నఁగాని సుతప్రేమనుజూడకనాసురుండె స
న్కట్టి నిశీథమందున నాకానాకపోటఁ ద్యజించెనంటిరీ
పట్టు సమీక్షసేయ భగవంతుఁడవీవని నొక్కిచెప్పదే? 47

ఉ॥ గోకులబృందలోనఁ దిమకుంగనులంబడె సీతఁడంటి ర
య్యా! కమలాక్షి రాధికకునయ్యది యేగడివాసఘామి; మా
ద్వైకసమాసవాణియు సదేవనిఁ జూడఁగ బుద్ధిపుట్టు క
ప్రామాకృతిపాకుమార్యమివియన్నియుఁ జెప్పవెశిష్టతత్త్వమా—

ఉ॥ జాలముసేయనేల తమసంగతిఁ జూడఁగఁ జిత్రమయ్యె మీ
రీల నెఱుంగలేనిపుడు రేయొకజాము గతించె రేవుషః
కాలమునందె లగ్నమటుగాపున తచ్ఛుభవేళ శ్రీమదా
స్టాళు వివాహముజరుగునాటిదినంబు పవిత్రమాటచే. 49

శా॥ ఆగోదాసతిపెండ్లిలోఁ దిమకుఁ గన్యాదానముంజేయ హ్మా
ద్భాగంబందునవెంచి నేవలయు సంభారంబులగ్గోడ దే
వా! గైకొంటిని యోగ్యలగ్నమది దాయన్వచ్చె మీకోర్కె నా
న్నాగణ్యదక్కిన మూఁడుజాములకులోసంగాదె యత్నింపనా. 50

ఉ॥ హాస మహోద్ర! శిష్యునసుఁగాపరెనాసుతపెండ్లిలోనె క
ల్యాణపుటంటిరందుకొఱకయత్నముసేయుఁగ నూహపుట్టె నే
సినిశి మాపురంబునకు నించుకదూరమునందునున్న కృ
ష్ణానది దాటనావలగసంబడు పల్లెకుఁబోయి వచ్చెదన్. 51

చ॥ అదియొకపల్లె కార్షణ్ణురినానియెయున్నది దానియందు సం
పదఁదులఁదూగుచున్న యొక వైష్ణవశేఖరుడుండె నాగుణా
స్పదునకు నేనంగ నొకప్రాణమతండును మాకులంబునం
దుదయముఁజెందెవానికడనుండెను పుత్రిక లక్ష్మి పేరునన్. 52

ఉ॥ అతఁడు సమీపదేశ ప్రసహస్త్ర రమందునఁగంఠదఘ్న సం
స్థితిని వహించి ప్రత్యహము శ్రీతురగాననమంత్రరాజము
న్వితతమనోదృఢీకృతిని వేలరువేయు జంపించుచుండు కా
మిత ఫలసిద్ధిదాకనట మిక్కిలిదీక్షఁ జెలంగు నెంతయున్. 53

ఉ॥ కావుననాకనుజ్ఞ నొసగన్ మిము వేఁడుచునుంటి యుష్మదా
జ్ఞావిధపుష్పమట్టు శిరసావహనీయము మాకుఁగాననే
నేవిధినైన నాతనిని నీవిషయంబున నొప్పఁగాఁజేయఁగా
బోవుచునుంటి భవ్యగుణభూషణ వెంటనెవత్తుఁ గ్రమ్మరన్.

చ॥ అవియతని న్సొదంబడిచి యమ్మహనీయ మహోత్తమాశిషం
బునుగొని నేనకాంతముగఁ బోవుచునుంటినటంచు నీవు నె
మ్మనమునఁ జింతనొందక కుమారియు నీవును గూడ నీమహా
త్మని పరిచర్యచేసి కడుతుష్టునిఁజేయుమటంచు భార్యతోన్. 55

సీ॥ నుడివి కృష్ణాభిముఖముగా నడువఁదొడఁగె
నర్ధరాత్రిన నొంటమై నాగృహస్థు
పుడమి మాత్రము పిండారఁబోసినట్లు
పండువెన్నెలతోడఁ దానిండియుండె. 56

ఉ॥ పాలితసత్కవీంద్రరసపత్కమహీయ పవిత్రధామ ! దే
వాలయపుష్కరిత్రికార్పకల నార్జితవిభ్రమయోగవిశేష! మ
హాప్రాజ్ఞ పురీప్రతిష్ఠితశుభంకరసత్ర! రసజ్ఞకోటిరె
డ్డీ ! వరికస్వర్ణపగ ! మహీసురపోషణదీప్తహాసనా !

ఇది

శ్రీ నుదిమెళ్ళ రామానుజాచార్య విరచిత

మురళీధరవిలాసంబను సర్వజనప్రబంధంబునందు

తురీయోల్లాసము.

# మురళీధర విలాసము.

## పంచమోల్లాసము.

కం॥ శ్రీ వేదాంతవచశ్శ్రీ
సేవా విమలాంతరంగ! సేవితరంగా
ధావకసంగ! మనోహర
భావమహోత్తుంగ కీర్తిధాసురరెడ్డీ. 1

ఉ॥ ఆరయుమంతమీదట గృహస్థశిరోమణి! శీతచంద్రికా
సారమనోజ్ఞకాష్ణతట సన్నిధికేగిన సట్టివేళ స
చ్చో; రమణీమణీవిరహశూలనిఘాత కృశాంగుడౌచు సం
సారమునందు దీరని విషాదముగల్గు వియోగియొక్కడీ
తీరున దుఃఖమొందుచు దదేకమనస్కుత బర్యటించుచున్.

ఉ॥ ఎక్కడికేగువాడ హృదయేశ్వరి! యింకను నీవునాకు జే
జిక్కుదువంచునాసమదిఁ జేయుటవ్యర్థము కాష్ణపూరమే
చిక్కక నాకు బ్రాణములధీరత బాయుట పాపహేతువే
యిక్కడ నీవులేక వసియింపగ జాలను బ్రాణధారినై. 3

ఉ॥ ఏయెడ గూరుచున్న హృదయేశ్వరి! జ్ఞప్తికివచ్చెదేటి క
వ్వా యిక నీవియోగభరబాధ భరింపగ జాలనోయి! చం

దాఁ! యిటులున్న దేమయ! హిమార్ద్రితనుండెదు నీదు మేను త
ప్తాయసపిండమట్లు విరహవ్యధలీగతి మద్దగట్టెనే. 4

ఉ॥ కూరివిధుంతుదోగ్రరదకోటి సమాహతిచేతఁగాని తా
రారమణీ నిమిత్త రణరంగమునందునఁగాని యక్ష్మరో
గోరు భరాప్తిఁగాని ప్రవియోగవతీజన దత్తశాపవా
క్పారతఁగాని చావవిది చోద్యము పాపి చిరాయువాటనా!

చ॥ అరయ శ్మశానమందుఁదిరుగాడెడు భిక్షువు బ్రహ్మహంత ని
న్నిరమునఁ దాల్చెనంటి విడిచెల్లును మీఁద సమస్త జంతు సం
హరణమె నైజవృత్తి భుజగాదృతిఁగాంతురు దుర్విషంబు ని
ర్భరు వెసదాల్చినారు సరిపోయెను మీసహవాసమెంతయున్. 6

చ॥ మలయసమీర! నీకొకనమస్కృతిఁజేయుదు మళ్ళిపొమ్ము శీ
తలగతినుండు నీపిపుడు దావవిధంబననుంటివేల హా!
తెలిసెను; చందనద్రుమవనదేశ చరత్ఫణిరాజపుత్రికా
విలయ మహాభయంకరకునిశ్వసనానిలమేళనంబెగా. 7

ఉ॥ కాండము పుష్పమేయగునుగాని రతీశ్వర! తప్తలోహ దు
ష్కాండముకంటె మిక్కిలి దపింపఁగజేయు వియోగి కోటినీ
కాండము కాలిపోను ననుఁగాల్చుకతిందువదేటికయ్యె! బ్ర
హ్మాండములన్ హరించు హరుఁడై నను నిన్మసిఁజేయకుండెనే

చ॥ అతనుఁడవై తివామె హరుఁడై నను నిన్గదలింపలేఁడు నీ
కతన వియోగులెందఱు యకాలమృతింగనినారు పాపమీ

హతికలుషంబు నిన్ను హతమార్పదె యెన్నఁటికైనఁగానిఁ నే
సతి నొనరింతుబాణమును నాపయినెక్కిడఁబెట్టఁబోకుమా. 10

ఉ॥ సరసిజ! నాసతీతనయన సామ్యమునందిన నీవుగూడ నా
ఖరకరకరంబులో మునిఁగి కన్పడవెక్కడ చేసెవాఁడ నే
విరణి సతంబుఁ జిత్తమునుగాల్చుచునుండెమి నీమరంతటు
ద్విరహదవాసిలంబును ధరింపఁగఁజాలుదుఁ బ్రాణధారినై. 11

ఉ॥ ఓయి! రసాల! యీసరణినుండుగదా! యెప్పుడైనఁగాని నా
ప్రేయసి యిట్లువచ్చెనె? శిరీషసుమస్పృహణీయ దేహమా
హా యనిపించు ముద్దుమొగమందముఁజెందెను వన్నెదోయి నా
పేయపు సోయగంబు మఱపించెడు చక్కనినాసయూ మెకుఁ.

గీ॥ ఓయి! తాపింఛమా! వినుమొక్కమాట
చేఁదమలపాకువంటి శరీరమందు
యౌవనభరంబు దొఁణికిసలాడుచున్న
పదునెనిమిదేండ్ల ప్రాయంపుఁ బడుచుపిల్ల
కంటికెప్పుడైన నీవారిఁగానఁబడెనె. 12

చ॥ ఘనకుచకుంభభారమునఁగా నొకయించుకవంగియుంతు మె
ల్లనడయాడునప్డు కరిరాజగతిన్స్మరపించుచుంటు న
న్నునిగళనాదమై ఖరి స్వనత్పికజాతిని వెక్కిరించునే
మనుదువుచూచినావె! కలహంసమ! చెప్పు మొనర్తునంజలిన్.

చ॥ మిసమిసలాడు బుగ్గలను మ్రుగ్గము సౌఖ్యము కోమలప్రభా
విసరముచే వెలుంగు ముఖబింబము చంద్రునిఁబోలియుండు నె
న్నొసటి మృగీమదంబెపుడు సూర్యునివాసనఁ జిమ్ముచుండు నీ
కసలు మనస్సురేచెడులునైన నెఱుంగవె నాసతీమణిన్. 11

ఉ॥ ఓ కలహంస! నీవు స్మృతియుండుటను నాప్రియురాలిపెద్ది సు
శ్రీకరయానచాతురి నెఱింగిన హేతువుచే నొకప్పు డా
నైరితసీమ నీవు పతిసన్నిధినేమొ వచింపుచుండ రా
గాకమనీయహంసకరుతంబని వచ్చితి జ్ఞప్తియున్నదే? 15

ఉ॥ ఔను యువార్థిమాయపికమా! గళనాదములందు నిప్పురా
నౌను సమానరేయగుదురామె వసంతవనే కదింద్రి! నీ
వేను రసాలపల్లవములేరి సమర్పణమందొనర్తు నీ
వైనను చెప్పవెయ్యో విరహార్తుఁడ నాప్రియురాలి జాడలన్. 19

చ॥ శుకమా! నాసతియున్న నిన్ను వచనస్ఫూర్తిస్ఫురంబించె జ్ఞా
పకమున్నే యపుడీపు కోపమున ధావ్యత్పాటలతోరిట వై
పికమున్ సాయముపిల్వ నేజిత్తుఁడ నీవేలా వృథావాదనం
బుకుఁ గాల్దువ్వెదు పక్కడా జయము పోపోయంచు గెంటింపదే

ఉ॥ ఇంకను తత్పరాభవ మెంచుచు కోపరసోరుదృష్టి నా
పంకకుజూచె దేమిటికి వద్దిక రత్నఘ గాని మిత్రమా!
పంకజనేత్ర నీ వెఱుగవా! దయచేసి యొకింగియున్న ని
శ్శంకత చెప్పు మీకొసఁగఁ జక్కని దాడిమిపండు తెచ్చితిన్. 18

ఉ॥ ఒక్కొకకన్ను చేరెడుగనుండి విభీతభవత్ప్రియాచల
ద్దృక్కులమాడ్కిఁ జంచలపుశ్రీఁ జెలువారుచునుండు నింకఁదా
బక్కననవ్వినప్డు రదపంక్తి సుమాంకురమట్లు దోఁచు నీ
వెక్కడనైన నిట్టి సతినీక్షయొనర్చితివే కురంగమా!

ఉ॥ ఏమని; చక్రవాకి వచియించెద వార్తిచెలంగఁ బాపమా
నే మరిదుఃఖమొందెదవు నీవలెనేనును దుర్వియోగ బా
ధామహితార్తిపీడితుఁడవానికి నిర్వరమేమొనర్తు మె
ట్లో మరునాఁడు నీవుసుఖమొందెద వేగతినాకుఁ జెప్పుమా. 20

ఉ॥ ఈవిధి ముక్తకంఠతసహీన ప్రియావిరహార్తిచేతఁ గృ
ష్ణావిమలాపగాతటి విచారమునందెడు వానిఁజూచి రా
ధావరుడంతమీద నిహతక్రముఁడై క్షణకాలమట్టె సం
భావనఁజేసి మెల్లనిటు పల్కె వియోగికి నోమహాశయా! 21

ఉ॥ ఏటికి? పాపమిట్టు తపియించెద వూరటనొందుమింక వ్య
ర్థాటనమేల చేయుదుకటా! కరుగున్నద రాయిగూడ హృ
త్పాటనఁజేయు నీవిరహభారసముద్భవశోకగీతికా
ధాటికినేతదర్థమెగదయ్యా మునుల్ భవముల్ త్యజించుటల్. 22

ఉ॥ ఈనడిరేయి; నిచ్చటికి నేగతివచ్చితి వెట్టివాడ కృ
ష్ణానది చూతవృక్షములొసంగునె నీప్రియురాలిజాడ య
ట్లైని ప్రపంచమంతయు నిఁకేటికి రమ్మట గూడుచుందమ
య్యా! నిజమెన్ను మీసుఖములన్నియు మీసవుఁదేనెలేగదా! 23

చ॥ అరయ వివేకశాలి భవమందు సరోరుహపత్రవారి వై
ఖరిని జరించుఁగాని యిటుగా మమకారముఁబెట్టుకొన్నె పా
మరుఁడవుగావు నీవు నిజమానిని నామమహర్నిశంబు నీ
వరుస జపింతువీదృశజపంబునఁబుణ్యమ; పూరుషార్ధమా! 24

ఉ॥ ఇక్కడకేమి? మీరలనరెవ్వరలిట్టి వియోగబాధ మీ
కెక్కడనుండివచ్చె వచియింతురె సర్వము మీచరిత్రి మి
మ్మెక్కడొ జూచినట్టు పలుకెక్కడొ పూర్వము విన్నయట్లు నా
కొక్క తలఁపుగల్గె నగునో యది గాదొ మరెట్లు చెప్పుడుౘ.

ఉ॥ నాకదియేమొ? చూడగ మనంబున సంశయమొందుగల్గె న
య్యా! కనబుచ్చుమిట్టు భవదాస్యమునెందునో చూచినాను మీ
రేకడ జూచిరన్న నదియే స్మృతిలేదు సరే! హృదార్తిమే
వేకనస్టనించె వచియింపుఁడు చూతము శాంతియత్నముౘ.

చ॥ అని మురళీధరార్యుఁడిటులావరమొప్పఁగఁ బల్కరింప మె
ల్లన నొకనవ్వు మోమునఁ జెలంగఁగనాతఁడు పల్కెనిట్టులో
యనఘ!ప్రపంచమందునొకఁడారయనొక్కనిఁబోలియుండుఁగా
వున నసుఁజూచి యుంటుటది పోలదుపాపముభ్రాంతినందితో.28

ఉ॥ ఏమది యట్టెచూతువది యేపని మోమునమోముపెట్టి దే
వా! పరియూచి గాడు రమవంటి మహాశయులిట్లు జూడ నే
నేమియుఁ దస్కరింపఁ దమయింటన లైనను నిట్టికృత్యము
ల్నామది కెప్పుదేమి యవినచ్చుపు పోయెఁద దీహాలెన్నడో 28

ఉ॥ ముందుగ నాదుతండ్రి యిడమున్నిచ్చెఁ బ నానువారి యూడె నే
సందడిఁ బెట్టెధన్ విడక సన్నుతిసుందరి మహాసుధాప! యా
నందము మీరఁ జాలిఁ గుమున నాటి నాటి మేటినై తిన
న్నందురు దోఁచుచుండు నహరారము సేతురిఁ జేమిచెప్పుదున్ 29

ఉ॥ అంతటితోడఁ దృప్తి మదియందుఁ దలంపక సత్ప్రభావ! మీ
యింటటివారలెట్టి విషయంబుడు మీసలఁ జీబెట్టరాదు నా
చింతట నైనఁ బాపపరిహారము దానని యెంచి నావిధం
బంతయుఁ జెప్పుచుంటిని మహాత్మ్య మురంబు గ్రహింపవే! 30

ఉ॥ స్నానముఁ జేయు స్త్రీలపనంబులు దొంగిలి వానితోడ దు
ష్స్నానముఁ బ్రాంచితిని నాకులయంబున వాని పర్వలం
గానఁ గనైతి నెప్పనికా పట్టఁ దలంచిన కన్యనంత స్వా
ధీనగ దొంగిలించితిని చేవిధిఁ జేసెతిఁ గొంతకాలముల్ 31

ఉ॥ ఒక్కఁడు నాతని యొక్కవిషంబున జోస్యము పుష్పకొంటి పె
ద్దక్కన జేసికొందఱ హతాత్ముగఁ జంపితిఁ గొన్నిపంకముల్
అక్కట నాకరాన హతమయ్యె సుధీవర! సర్వమంగళం
బక్కడదోడనయ్యె నసుఁ బట్టినవారలు మాత్రముండరే 32

ఉ॥ నాయసహాయమున్దలచి నాకడవచ్చిన వారికప్పుడే
నేదియుఁ జెప్పకుండఁ గడుసీయెడ నాయెడ ద్రిప్పుచుందు స
యా! దయగాని లేక మఱియాదయుఁగాని శమంబుగాని దీ
నావృతి గానియాతనికహాహ్యాదినున్న దె వీసమేనియున్ 33

ఉ॥ ఇంతకుఁ జూడఁగా నెనిమిదేండ్లు రమారమి నాటనుండి నే
నెంతహృదార్తి నందితినొ! యేమియెఱుంగవుదుపయ్య నీవు నా
కెంతయు సంతసంబు మదినేర్పడఁ జేసెడు ముద్దుభార్య తో
నంతరమేగెనంతట హతాశుఁడనై తినిఁ కేమిచెప్పుదున్   34

సీ॥ మోము షోడశకలాపూర్ణ రాకాచంద్ర
రమ్యతాగర్వనిర్వాపకంబు
మేను హేమాసార శ్రీసమోత్ఫుల్ల గు
లాబీప్రసూనసమార్దవయుతంబు
పలుకు చూతాంకురాస్వాదమోహనకంఠ
కోకిలకాకలీ కోమలంబు
నడక హంసకులాంగనామనోజ్ఞవిలాస
యానచాతుర్యఘనాపహారము

గీ॥ అట్టి ప్రియురాలు నాకిఁక నమరునయ్య
యెన్ని జన్మంబులెత్తిన నింకనీవి
యోగభారాన బ్రదుకుచు నుండలేక
కృష్ణవేణికిఁ బ్రాణమర్పింపనుంటి.   35

ఉ॥ తక్కిన భార్యలిర్వురు యథార్థము పాపమునాటినుంటి పెం
పెక్కినకూర్మితోడ మదివేఁడుగ నీర్వురు నీర్ష్యలేక నా
కెక్కువ సేవఁజేసినను నెక్కుడు నామది కద్దియేమొ నా
చక్కటి యట్టిభార్య విషయంబుఁ దలంచిన గుండెనీరగున్.   36

ఉ॥ చక్కగదీర్చిదిద్ది సటుసొంపుగనొంపుగనున్న ముక్కు పెం
పెక్కన భర్తృప్రేమ గురిపించెడు కన్గవ ముద్దులొల్కు చే
చెక్కులు శ్రీలచాటివలె చెన్నువహించెడు ముద్దరాలు నా
చెక్కడ చిక్కనయ్యొ కతమింతకు నాయఘకృత్యమేగదా! 37

ఉ॥ ఇంతవిరాగిమేను మదినెంచుటకిద్దియె కారణంబులో
కాంతశమామెపోపుటకు గారణమేమియొ చెప్పనైతి నే
నెంతకుచేనుజూడగసహీనచరిత్ర! సుఖంబులన్న నా
కంతటితోడఁబోయె మరి యట్టిదినంబులు నాకువచ్చునే! 38

ఉ॥ నేనొకవేగుజామునపనీరరుహాననతోడఁగూడ బృ
స్థానదిఁజేరి యచ్చటఁ గనంబడు నొక్కతమాలవృక్షస
న్తానపరంపరాకలితసవ్యనికుంజమునందు మన్మథా
ధీనుఁడనై రతిక్రియల దేహముమిక్కిలి నొచ్చియుండఁగా

ఉ॥ ఆనదిపూరమందు మునిమారగఁదానముచేయఁ గోర్కెలో
నూని కళత్రమేనునటఁబోయి పరస్పరమాజలంబులన్
మేనులపైనఁజిమ్ముకొని మిక్కిలి మక్కువ నీటియాట నెం
తేనటఁ గొన్నిచేష్టలఁదదేకమనస్కతనొందియుండఁగా. 40

ఉ॥ ఆసమయంబునందొక మహాత్ముఁడుపాపముడాద గొప్ప స
న్యాసి విధానమందెను తదాపగఁ దానముఁజేసి యర్ఘ్య స
న్యాసముఁ జేయుచుండు సమయంబున నాసతివానినేననే
ధ్యాన సరోజమొక్కటి తదాననసీమ గిరాటువేసెనన్. 41

ఉ॥ అంతటనాతఁడయ్య ప్రలయార్క విధంబునఁజూడనొప్పి దు
ర్దాంతమహోగ్రుఁడై యటఁ దదంజలితోడనె మూర్ధ్నిరాలఁ లో
కాంతరమేగుమీవనుచు శాపమియించెఁ దదుక్తికంత వి
భ్రాంతుఁడనై తదీయ పదపద్మములంబడి గద్గదిధ్వనిన్. 42

ఉ॥ ఈవిధినంటినేనపుడ హీనదయాకలితాత్మ! నాదు భా
ర్యా వినయంబసహాస్యముగునైనను మీకు క్షమింపఁజెల్లు మీ
రే; విమలస్వభావులిటు లింతమహాగ్రహవంతులైన దు
ర్భావులమైన మాకు శమవైఖరినుండెడు మీకుభేదము
న్నే; పచియింపుడయ్య! మము నీగతిజేయుటధర్మమేః ప్రభూ!

ఉ॥ పూసలలోనిదారమటు పువ్వులలోని పరీమళంబుగా
భాసురశీల! మేమదొక వైఖరినుండగ నింతలోన నా
హా! సకలార్థవేత్తవుగదా! మహనీయ! దయాత్మ! నన్ను స
న్యాసివిధంబుజేయ మరియాదయె నీకెటుపాడిజూచినన్. 44

ఉ॥ ఆరయలోకమందు విమలాత్ములుగూడ నొకానొకప్పుడే
దోరమణీయశీల! యిటుదుందుడుకుల్చరించుచుందురీ సం
సారులమైన మేమిటుల సల్పుటనైజము పూర్వకర్మ సం
చారమె వీనికెల్లను విచారణఁజేయ నిదానమెంతయున్. 48

ఉ॥ అందునఁగూడ సౌఖ్య విషయంబు మహాశయ! నాసతీమనం
బందు భవాదృశాళి నపమానమొనర్చెడు పాడుబుద్ధి యే
సందున్ననలేద; యిద్దిగ్రహచారవశంబున దాపురించె నే
మందును మీరుశాపమెటులైనను ద్రిప్పి యనుగ్రహింపరే! 46

ఉ॥ లసతిమోమునేను క్షణమైనను జూడక నిల్వఁజాల స
య్యో! సరసుండవిట్టిపలుకాడఁగఁ బాడియె కత్తిమోమునన్
వేసిన నీసమైనఁ గనుపింపదు రక్తపుబొట్టు హాంతిహా
హా! సుహాసియమిద్ది యిటులౌసునిభాపనఁజేయ నెన్నతున్. 47

ఉ॥ అట్టిటి నామహాత్మ్యము హ్యావించిరమందునఁ గొంచెపార్తి చే
కొత్తగఁ గాలకోపుఁడయి కోమలదృష్టినిఁజూచి నిన్నుఁ బై
కెత్తి సమారు! దైవగతి నెప్పఁడు మాన్పఁగ శక్తుఁడౌను నే
నిత్తఱినిట్టులౌసునుచు నెంచితినేవిధి ప్రేమించెంబెనూ. 48

గీ॥ వచనమే బాణమరయంగ బ్రాహ్మణులకు
వచ్చె నిద్దాన భూమిగీర్వాణులనుచుఁ
గత్తిదెబ్బకుఁ గట్టును కట్టవచ్చుఁ
గాని దీనికి నామాత్రమైనలేదు. 49

ఉ॥ వాపున శాపవాక్యమును గ్రమ్మఱఁజేయఁగ నాకు శక్తిలే
దో? పరశల! తప్పదిది యారకపాపము! నీవదెంత దుః
ఖావిలభావవైన్యమున యాచనజేసిన నిష్ప్రయోజనం
బే; పలవింక పొమ్మనగ వెంటనె నాసతిరోషతప్తయై. 50

ఉ॥ ఓయి! మదుక్తి తప్పదు ప్రయోజనమేమియువేదటంచు నీ
వేయెడఁబల్కుచుంటి పటులేనిఁగనుంగొను మస్మదుగ్ర బా
ణాయిత శాపమంచు స్వామిసంబున నేమియొ చింతనేసి య
య్యో! యిటుపల్కె నీసనయునై గ్రహించెదవెండివీనినిన్.

గీ॥ ఇద్ది గడచియు నేటికి నెనిమిదేడు
లింతకును వారిజాదల నెఱుఁగ లేక
దృష్టి గోచరమయ్యెడు దేశమెల్ల
దిరుగుచుంటిని బైరాగికరణి నేను 52

ఉ॥ పాపము! మీరుపోవుపని పాడయిపోవును పోయిరండు నా
కీపరితాపభారమది యెప్పుడునుండును దానికేమి మీ
రీపగిదిన్ నిశీథమున కెక్కడకేగుట నావిషాదగా
థాపరిపూర్తియయ్యెను గదా యిఁక దాచకచెప్పుడు మీపరిస్థితిన్

గీ॥ అనిన నాతఁడు క్షణకాలమతని మోము
నట్టె తిలకించి తిలకించి యిట్టులనియె
రూఢి మీరలు భగవత్స్వరూపులనుట
నిజము నిల్కడమీద గాన్పింపకున్నె 54

ఉ॥ ఓమహనీయశీల! భవదుక్తి ధురీణతవిన్న నామన
స్సేమకుఁగగ్గె విభ్రమము శ్లేషలతోబహుయుక్తి యుక్తతన్
నీమహిమంబుఁ జెప్పితివి నీవొకమాయలమారివయ్య నీ
వే మురళీధరుండ విలవేల్పువు నేనిఁక సంశయింతునే. 55

గీ॥ దొంగతనమును దండ్రిముందుగ నొనర్చె
సంటివిదియును జూడతథ్యంబుగాదె
మున్ను వసుదేవుఁడే నిన్ను మ్రుచ్చిలించి
నందపల్లెకుఁ జేర్చడే బందినుండి. 56

గీ॥ హాస; భవదుదీరితకథాక్రమమునరయ
సీ ప్రథాపమెయందు ధ్వనించుచుంతె
అనుచు తచ్చరణాంబుజమును స్పృశింప
బోవ నాతఁడు బలవంతమున గ్రహించి. 57

ఆ॥వె॥ ఓయి! వెట్టివాఁడ! యూరకసీవిట్లు
భ్రాంతిఁజెందెదేల స్వాంతమందు
దొంగవాఁడసనుచుఁ దొల్లి చెప్పితినేను
నాదు మాటనెట్లు నమ్మఁగలవు. 58

ఆ॥వె॥ నిన్ను నేను జెప్పుమన్నదెద్దియు పోమె
పాడు భ్రాంతిలోనఁబడితివీవు
ఏను బ్రహ్మఁడనైన నీలాటిగతియేల
పట్టు వట్టిమాట భ్రాంతిపడకు. 59

ఆ॥వె॥ చదుపుకొన్న పెద్ద సురసుండపీవాట
చేనియర్థమైనఁ గానఁబడును.
గాన నీకథానకంబదెద్దియొ చెప్పు
మనుచుఁ బలుక నాతఁడనియెనిట్లు. 60

ఉ॥ నందపురాగ్రహారమను నామముగల్గిన పల్లెయుంచె నే
నందు వసించుచుండుదు నహర్నిశముస్మురళీధరాహ్వయుం
డందురు పిన్నలో మురళియందురు పెద్దలవెట్టులన్న నా
నందమెనాను నేనొక సనాతనధర్మపరాయణుండనూ. 61

గీ॥ అరయ రాధాఖ్యఁ జెలఁగెడర్ధాంగిగలదు
కనకపల్లికయను పుత్త్రిగలదునాకు
పావనభవాబ్ధిశాశీః ప్రధానకలన
సత్కరాస్యుండనై తినయ్యా! మహాత్మ! 62

ఉ॥ మాసమునుండి నేనిచట "మార్గళి" దీక్షచెలంగనొక్క స
న్యాసిసశిష్యుఁడై యొకదినంబున నింటికినేఁగుదెంచె శ్రీ
వ్యాసునిమాడ్కి నంత ముదమారఁగఁ బూజలొనర్చి నిర్గతా
యాసునిఁజేసి వారి కథనంతను వింటిఁ గ్రమక్రమంబుగా. 63

గీ॥ వానికిని నాసమార్తెఁ బరిణయమునుఁ
జేయఁగా నిశ్చయంబును జేసికొనఁగ
శిష్యునకుఁ గూడఁ బెండిలిసేయుమనుచుఁ
బలుకఁ దత్కన్యకార్థమై పయనమైతి. 64

చ॥ అనిన వియోగియప్పుడు మహాదరణంబు చెలంగ సంతసం
బునఁబులకాంకురంబులుకపోలములన్గనుపట్టుచుండ; నో
యనఘ! త్వదాత్మజాతగన నాసమునంబునఁ గల్గుచుండె నే
ననినది నీకుఁ గోపమగునా! మరియాదలనే నెఱుంగనే 65

ఉ॥ పావన సీతనూభవను గాంచఁగ గోరికగల్గెనాకు వి
ద్యావిషయార్ధవేత్తవుగదా! గృహమేధివరేణ్యా! కన్యకా
భావనయున్న లోకమదివాంఛయొనర్చుట దోసమౌనె నీ
వేవిధినైన నీతనయనిప్పుడు చూపకతప్పదెంతయుఁ౯. 66

ఉ॥ శాపవశంబుచేత నిటజన్మమునందినఁగాని నాసతీ
రూపముగుర్తుపట్టుదును రూఢిగనామెకుఁ గొన్నిగుర్తులన్
జూపెద నామెగూడ ననుఁజూచిన గుర్తునుబట్టునయ్య నా
కీపరితాపభారమదియేగునుజూడఁగ నీకతలునన్. 67

సీ॥ అరయ నామెకు వామపాదాబ్జమందు
శ్రీలుగులికెడు సౌభాగ్యరేఖయొకటి
గలిగియున్నది సందేహగరిమనీకు
గలుగ నవకాశమేలనింక స్మహాత్మ!

ఉ॥ ఈవిధనాకు నీతనయ నిప్పుడు చూపవయేనినిట్టి కృ
ష్ణా విమలప్రవాహమునఁ జచ్చుటనిక్కము దానిచేత హ
త్యావిధినీకుఁ జుట్టుకొనునయ్య యథార్థము నాప్రతిజ్ఞ క
న్యావదనంబుఁగాంచుటయొ యారయనీల్గుటయుండెనీయెడన్.

మ॥ కనుచూపందెడు మేరయందుఁ గనులం గాన్పించు సంధ్యాప్రభా
ఘనభూమీధరపంక్తులున్మధురరాకాచంద్రికల్కోమల
స్వనరీతుల్నెలయేళ్ళ గానములు భాస్వద్వస్తువుల్నామనం
బునకుం దీవ్ర వియోగభారమది హా పుట్టించునెంతేనియున్. 70

గీ॥ ఎచటఁ గూర్చున్న నాసతిహృదయమునకు
గోచరించును మనమెంతొ గుందునంత
దాన నాకెట విశ్రాంతిలేవికతనఁ
గూరుచుంటిని నీనదీకూలమందు. 71

గీ॥ అనుచు నీరీతిగానతఁడనగరెంతు
జాములకుఁగూడఁ బైనసేజరిగె రాత్రి
అంత ప్రతిమాటనేమియుననక మురళి
కట్టె మాదిరినిలుచుండెఁ గదలకుండ 72

చ॥ జలజలపాఱుకొర్ష్ణవిలసల్లహరీతతి పాండురప్రభన్
కలకలలాడు చంద్రుని వికస్వరకాంతులు సోఁకి యెంతయున్.
మిలమిలలాడుచుండె మనమెంతయువేడుకజెంద నంటలో
పలనొకబాల మెల్లనిటుపాడుచు డాయఁగవచ్చె వారినిన్. 73

ఉ॥ నందకుమార! నాహృదయనాధుఁడ వీవెయంటచు నామనం
బందుననమ్మి కేవలమహర్నిశమెన్నుచునున్నఁగాని నీ
డెందముమారకుండె నొకచేవిధినుండి తివాదినుండి నా
కెందుకు జీవధారణమిఁకేటికినేఁజని చావకుండునే.

గీ॥ తద్గృహాభ్యాగతునకున న్దానమిచ్చి
పెండ్లి యొనరించుతండ్రిరేపేమహాత్మ।
తండ్రిమాటకు నెదురాడఁ దలఁపలేక
కృష్ణకైనను బ్రాణమర్పింపనుంటి. 75

గీ॥ తల్లి పెను నిద్రలోనుండెఁ దండ్రిశిష్యు
నకు వివాహముఁజేయఁగన్యార్థమేగె
వచ్చినటువంటి సాధువు పవ్వళించె
పోయె రాతిరి రెండుజాములకుఁబైన 76

గీ॥ ఇపుడు చూడ నిరోధకు లెవరులేరు
నీవు గన్పింప వేయెడఁ బోవలేక
ప్రాణహత్యకై చివఱకుఁ బాలుబడితి
నున్న సత్యస్వరూప మిట్లుండెఁ గృష్ణ! 77

కం॥ అని యీవిధమునసంత
స్మనమునఁ శ్రీకృష్ణవిభుని మరిమరి భక్తిన్
ఘనముగ నెన్నుచుఁ ద్వరతో
జనకుని దాయంగవచ్చి చకితేక్షణయై. 78

చ॥ జనకుని గుర్తుబట్టి యొక స్థాణుపుమాదిరిఁ గొంతసేపు ని
స్వనమున నిల్చియుండ సుతవై ఖరినంతనెఱింగి తండ్రి నె
మ్మనమునఁ జింతసేసి మరుమాటలనేమియుఁ బల్కకుండ మె
ల్లన నిటుపల్కెఁ దుస్సహ కళత్రవియోగినిఁజూచి సప్రమదై. 79

ఉ॥ నాకథయంతయుం గనిన నాకె విచిత్రముగొల్పుచుండె న
య్యా! కమనీయశీల! పరమాత్ముఁడౌనసర్వేడు చిత్రమేయెడన్
నాకెఱుంగనౌనె! సుదినంబిదిచూడగ యుష్మదీయ సు
శ్రీకర దర్శనంబున విశీర్ణముగాదె పురాఘమెంతయున్. 80

ఉ॥ ఈమయె నాతనూభవ యహీనచరిత్ర! భవత్పదద్వయీ
సీమకు దైవయోగమునజేరె నిఁకీ కథకేమిగాని మీ
రీమెను జూచుకొండు హృదయేశ్వరియైన పరిగ్రహింపు డ
య్యా! మహనీయశీల! పరమాత్ముఁడవో పురుషుండవోగదా!

చ॥ అన విని యాతఁడేమి బ్రతియాడగనోపక జూచుచుండ త
జ్జనకుని భాషణంబున స సంభ్రమమై యటమీదఁ దన్ముఖం
బును గనుచుండఁ గృష్ణుఁ డతిమోహనరూపము దాల్చినట్లు నె
మ్మనమునఁ గానుపింపగ కుమారి పదంపడి శీఘ్రయానయై.

ఉ॥ అంత వియోగిపాదములయందున మన్మథబాణమట్లు పెం
పంతతమాత్మ రేకొనగ సాగి నమస్కృతిఁ జేసి నామనః
కాంతుడ వీవెయంచును వికస్వర తన్మధురాంకమందు ని
శ్చింతగఁ గూర్చుచుండె నటుజేయుట దోషమొ లేక దోషమో.

గీ॥ కూతు రెటుబోయెనోయని గుండి రాధ
యడుగు జాడనుబట్టి యీయెడకు వచ్చె
ఆ మహాశ్చర్య పరిణతి నరసియంతఁ
గట్టె మాదిరి కదలక నట్టె నిలచె. 84

గీ॥ ఇంతలోఁ దైర్థికుం డిదియేమటంచు
శిష్యుతోగూడ నచటికి జేరవచ్చె
నచటనున్నట్టి కథనెల్ల నరసి మురళిఁ
గని విచిత్రపు ఫణితి నిట్లనియె నంత. 85

ఉ॥ ఓరి ! పృష్టోక్తిభాషి ! యటులూరకఁ జూచెదవేల నింక నౌ
రౌర ! నిశీధి నొక్క విరహార్తుని మాటను నమ్మి యిట్టి వ్యా
పారము జేయఁజూచెదరె ! భార్యయు నీవును ఛీ దురాత్మ ! ని
న్నేరు గృహస్థుజేయుమని యేడ్చిరిరా ! నను వంశపాంసనా !

ఉ॥ ఇంకనుగూడ శిష్యునక దెట్టులొ పాపము కన్యదెచ్చి మా
వంకకు వత్తువంచు తనువంతయు కన్నులుచేసిచూడ ని
శ్శంకత నర్ధరాత్ర మొకజారుని మాయలునమ్మి హా! తదీ
యాంకమునందు స్వీయతనయా మణినుంచెదవే! దురాశయా

ఉ॥ హాయిగ! నేనదే బదరికాశ్రమమందునొ! లేక దివ్యగం
గా యమునా సరస్వతులు గల్గు ప్రయాగ వటద్రుమీడ నో
ద్యేయచరిత్రుఁడైన జగదీశుని ధ్యానముసేయకుండ నే
నీయెడ కేగుదెంచుటిదియే మొదలెన్నగ పెద్దతప్పుసూ. ౮౯

ఉ॥ ఆదిని తల్లి దండ్రి కళవాయెను పిమ్మట విద్యఁజెప్పు స
త్పాదులుగూడ పాడు జ్వరభాధకు లొంగి గతించినార లీ
వేదియొ యాసపెట్టి తుదకీవిధిజేసితి వింతకన్న నే
నేదెస కేగినప్పటికినీ దురదృష్టముగాక భాగ్యమే!

ఉ॥ వచ్చితి దైవయోగమున వచ్చినతోవను వెళ్ళకుండ నీ
యిచ్చకముల్వినంగ మదినేలఁ గుతూహలమందితయ్య! నీ
సచ్చరితంబదంతయును చాలును బుద్ధిని దెచ్చుకొంటి నా
యచ్చపు శీలమెల్ల తుదకక్కట! చేసితె! మట్టిపాలుగా. ౯౦

గీ॥ ఎన్నగా! నీవదొకతృణచ్ఛన్నకూప
మనుచు దెలియంగలేనైతి నరరె! పాప
మెందరెందరు నామాడ్కినిట్టి కూప
మందు గూలిరొ! గోవులమంద పగిది. ౯౧

ఉ॥ ఏమది గ్రుచ్చిపెట్టినది యేవిధమారయుచుంటి వోరి! న
న్నేమయిన న్వయిబడుచు హింసనొనర్పగ గోర్కెబుట్టెనే
మో! మరియెంతమంది నిటు మోసము జేయగలేదు మున్నునీ
పీమహినెంత కేస్దగుదు విద్దిభవత్కులసంప్రదాయమా! 92

మ॥ తపమా! పాడయిపోయె పెట్టునను సిద్ధాన్నంబు లేదాయె నా
కపకారంబునుచేయఁ జూతువని యాహా! యెంచలేనైతి నే
నపహాస్యుండనుగాదె లోకమున కన్నన్నింక నేనుండ నీ
యపకీర్తిన్భరియింపఁజాలనని కృష్ణాపూర సాన్నిధ్యమున్. 93

ఉ॥ అటఁ జనుచున్నవాని కరమట్టె గ్రహించి గృహస్థుడంత హా
కటకట! యెట్టి మాటవినగా వలనెనా మహనీయ! యట్టులో
పుటయన మీ కకృత్య మటబోవుటనాకు సమంజసంబు నే
నెటు బరికించిచూచిన నిఁకియ్యదియేగతి విద్వదుత్తమా! 94

ఉ॥ మాకుల సంప్రదాయమనుమాట భవాదృశులాడనౌనె? యే
నో కలుషాత్మకుండ భవదుక్తికి పాత్రుఁడనౌదుగాని దే
వా! కమనీయశీలురు మహాత్ములు నా కులవృద్ధులెల్ల హా
నాకతనంగదా కుల సనాతనధర్మము ధ్వంసమౌటకున్. 95

గీ॥ కాన నే నాత్మహత్యకు గడగవలయు
గాని యద్దానికై మీరు గడగరాదు
అనుచు పైపంచ నడిభాగమున బిగించి
కృష్ణలో దూక జనువాని గేలుబట్టి. 96

గీ॥ రాధ కన్నీరుగారఁ హా నాధయనుచు
ప్రాణహత్యకు సమమైన పాపమున్నె
యిట్టులొనరింప మీమనసెట్టులొప్పె
నింతకన్నను దుష్కీర్తి యెందుగలదు. 97

కం॥ అని యీవిధమునఁ బలికిన
ఘనమతియగు భార్యమాట గాదనకంతన్
మనమున నెద్దియుఁదోచక
గనుచుండగ నాతఁడొక్క గానమును వినెన్. 98

పల్లవి:—గాన ధురీణం మురళీపాణిం భ్రమరకగోఖురరేణుం
1 హతభవలీలం మృదులకపోలం భజ; జనః కోమలశీలం
2 సకలచరాచర జగదవనాకర పదయుగళం కలితేలం
3 కాళీయాహిఫణాతట భాసురసన్మణిగణఘృణిలోలం
4 వారిదనీలం విలసత్ఫాలం కౌస్తుభరత్న విశాలం
5 కుటిల మనోజన తూలదవానల మతులపృదుల సుదుకూలం
6 గలదురులహరీతట కృతమురళీ పిళునశ్రీఖేలం
7 కలయదయాలుం వరగుణజాలం సేవిత సరిదుదుకూలం. 99

గీ॥ అరయ నీరీతిఁ బాడుచు నంబరమున
నుండి నారదుఁ డచ్చోట నుట్టిపడగ
మురళి తద్దర్శనామోదమునఁ జెలంగి
విధివదర్చన మొనరించి వినయమొలక. 100

ఉ॥ నారద సంయమీంద్ర! భువనంబున మీరలు సర్వవేళ సం
చారము జేయుచుందురు విచారణచేసి వచింపుడిట్టి సం
సారిగలాడె నేననినశాబ్దిని నిల్పగనైతి నిద్దికం
సారి విలాసమా! మఱి మహాద్భుతమిద్ది మనుష్యమాయయా.

ఉ॥ ఆదిని నేను వీరికి మదాత్మజని త్తునటంటి నంత వీ
రేదియొ గొంతసేపు నను నెంతొ పరీక్షనుచేసి పిమ్మటన్
గాదనకుండ శిష్యునకు గావలె పెండ్లియటంచుఁ జెప్పి నీ
వేదెసనైన నొక్కసుత నెట్టైటొ దెమ్మనిపల్కె నారదా? 102

గీ॥ అంతకన్యార్థమేను ప్రయాణమైన
సరణియందున నీరీతి జరిగెనయ్య
అరయ లోకత్రయమునందుఁ దిరుగుచుండు
నీవెఱుంగని విషయమున్నె! మహాత్మ! 103

గీ॥ ఇప్పుడేరీతిఁ జేయగాహృదయమునకు
దోచనందున కృష్ణలో దూకబోవ
నింతలో మీదు సంగీతమేగుదెంచె
ప్రయతభావన! నాకు కర్తవ్యమేమి? 104

గీ॥ అంత నారదుఁ డిటుబల్కె నయ్య! మురళి!
నిన్ను బోలినధన్యుఁడున్నె జగాన
మురళి పాణియె నీగృహమునకువచ్చెఁ
జూడు మావంకనని వేలుజూపనచట 105

సీ॥ శతకోటి రవిరుచి స్పర్థాళమకుటంబు
శీర్షభాగమున సుశ్రీఁజెలంగ
మహనీయకానక మకరకుండలకాంతి
గండభాగమున లేయెండగాయ
గ్రీవాస్థలీలోల శ్రీవనమాలిక
పుష్పదామముల దోబూచులాడ
కటకకేయూరాదికప్రమభూషాద్యుతుల్
తత్తదంగముల దశ్శోత్తుచుండ

గీ॥ రాధికాదేవి యొకవంక ప్రణయభార
విలసదీక్షాపరంపరాకలనఁ గులుక
నాదిలో నింటికేతెంచి నట్టి ఘనుఁడె
శ్యామసుందరుఁడగుచు ప్రత్యక్షమయ్యె. 106

ఉ॥ అంతటనాయశోఽర్ధి కలయా యిదిలేక నిజంబయంచు వి
భ్రాంతినిఁజెందిలోన పిదపణ కుదివై పునఁజూడ నచ్చట
త్యంతముదావహంబయినయాకృతి యొక్కటిగానుపించె వే
దాంతవచః ప్రసంగములకైనను జెప్పగరాని దెట్లనణ. 107

సీ॥ లలితకస్తూరికాకలిత మౌతిలకంబు
లాలాటికతటిని సౌరభ్యమొలుక
త్రిజగతీమోహ కృద్దివ్యగానగవేణు
వధరోష్ఠపుటిని సయ్యాటలాడ

సాంత ప్తకాంచన చారూ త్తరీయంబు
స్కంధభాగములలాస్యంబొనర్ప
రమణీయకౌస్తుభరత్న శోభారాశి
చారువక్షః ప్రదేశమున మెరయ

గీ॥ కార్ష్ణలటి గానబడినట్టి కపటవిరహి
కోటిమన్మథ సౌందర్యధాటిచేతఁ
జూచువారల కంటికి శోభఁజేయ
సత్యతోగూడ నపుడుసాక్షాత్కరించె. 108

గీ॥ తన్మనోహర కృష్ణావతారయుగళ
వీక్షణామృతపాన సంప్రీతుఁడగుచు
మురళి యంజలి ఘటియించి మోకరిల్లి
భక్తిరేకొత్త నిట్లని ప్రస్తుతించె. 109

శ్లో॥ అహో!భాగ్యంభాగ్యంమయి జయతిగోలోకవసతః
ప్రభోసాక్షాత్కార స్సకల నిగమాంతైక వినుతః
ఇదానీం ధన్యోఽహం పరిణీతమిదానీం గతజను
ష్కృతం సర్వా వాంఛాఫలపదమిదానీముపగతాః. 110

శ్లో॥ జయతుజయతు రాధా సత్యభామా సమేతః
కరతలధృత వేణుః కోఽపి కృష్ణావతారః
భవతి యమవలోకాద్భక్తి మోహానుభావ
స్ఫురణ మతి నవీనంమాననేమామకీనే. 111

శ్లో॥ అపాస్త్రికృతాద్భుత మహామహిమాంచిత స్త్వం
లోకేశ ! హేయగుణపుఙ్జ మిమంజనం దాస్రి
గాప్పృత్య యన్నయన గోచరతాముపైషి
సౌశీల్య మేతదితివేల మహోత్వదీయం. 112

శ్లో॥ అతిదృఢభవబంధం త్యక్తు మిచ్ఛావతాంవా
నిగమవిశద తత్వజ్ఞానమా కాంక్షిణాంవా
ఉభయభువన సౌఖ్యం భోక్తుమీహావతాంవా
త్వదసఘ పదయుగ్మం భూయసే శ్రేయసే స్యాత్ 113

శ్లో॥ రాధాలోల ! తమాలనీల ! భగవన్ ! సంసారవిచ్ఛేదన
వ్యాపారైకధురీణ ! తాపసమనః పంకేజ మాధ్వీకర !
అంభోజాక్ష ! మహానుభావ ! విలసత్కోటీరవక్షోమణీ
కేయూరాంగదనూపురాభరణ ! తేనేయం సముప్సంబతిః. 114

శ్లో॥ సత్యామానసరాజహంస ! యమునారోధ స్త్వమాలద్రుమ
చ్ఛాయాశ్యామల దివ్యమంగళతనో ! వందారు చింతామణే
శ్రీమన్ గోఖురధూత ధూళికలనాసంగూఢ ముగ్ధాలక
భ్రాజిష్ణో ! వనమాలికాభరణ ! తే సోఽయంప్రణామాంజలిః.

శ్లో॥ శ్రీకృష్ణాయ ! యమాద్వహాయ! మధురానాధాయ బృందాటవీ
సంచారాయ చతుర్భుజాయ తులసీదామ్నే కులస్వామినే
లీలామానుషవిగ్రహాయ మురళీ సంగీత ధౌరంధరీ
ముగ్ధీ భూతచరాచరాయ భవతేఽజీయాదియంమేనతిః. 116

శ్లో॥ శ్రీనాథాయ దయామయాయ జగతాంనాథాయ గోవర్ధన
క్షోణీభృద్భరవాహకాయ త్రిజగన్మూర్ధ్నాయ కంసద్విషే
గోవిందాయ జనార్దనాయ విదురప్రేమైకధామ్నే మహా
భక్తాకూరపర(ప్రదాయ భవతే ధ్యాయాన్మదీయానతిః 117

శ్లో॥ శ్రీమంతౌ నవపల్లవ ప్రతిభటౌ వేదాంత సీమంతినీ
సీమంతాభరణాయితౌ మణిమయ శ్రీభూషణాలంకృతౌ
సర్వానేచన కౌసుపర్ణవసనపాంత శ్రియామండితౌ
మోక్షద్వారకవాటికావిఘటనవ్యాపార కుంచాయితౌ. 118

శ్లో॥ స్వేచ్ఛాచార వివర్ధమాన విషయవ్యామోహ సంఘర్షణ
పౌఢి హ్రీస్వీత విజ్ఞతాముఖ గుణగ్రామం జనం మాదృశం
అఖిలాంత్యదశా సముద్భవకఫశ్లేష్మాదిరోగవ్యథా
ధారాదుద్ధరతాద్రమారమణ! తేపాదానతాభీష్టదా. 119

శ్లో॥ జీయాత్కోఽపిమనోహరాకృతిరయం శ్రీమాన్పురాణఃపుమా
సంభోజాసనపార్వతీపతిశచీనాథాదిరక్షాపరః
మత్స్యాకార ముపేయుషా; భగవతా యేనాహత శ్రీత్రయీ
చోరస్సోమకనామకః ప్రళయవారాశౌ నిమగ్నః పురా. 120

శ్లో॥ జీయాత్సోఽయ ముదారసారకలనా ధౌరంధరీత్రాసితా
శేషోన్మత్తరిపున్సురాసుర శిరస్సమార్చితాం ఘ్రిద్వయః
కూర్మాకారముపేత్యమందరగిరేర్భారం వహన్ మోహినీ
స్ఫూర్జద్వేషధరో జహార రిపుతః పీయూషభాండంశనైః 121

శ్లో॥ జీయాత్త్వాదృగయం ప్రభాత సమయప్రోద్భూత సూర్యప్రభా
స్పర్ధాకద్యుతినైకరత్నకలనాభాస్వత్కిరీటాంచితః
వారాహాకృతిమేయుషా బలవతా యేనోద్ధృతా దుర్నివార
ణ్యాక్షాఖ్యద్విషతా పురా వసుమతీ గోళాకృతీం ప్రాపితా. 122

శ్లో॥ జీయాన్మత్పురతస్థితో యదుకులాంభోరాశిరాకాసుధా
భానుః కౌస్తుభరత్నభాలసదురః పీతః కృపాభూషణః
ప్రహ్లాద ప్రియభక్త రక్షణ కృతేశ్రీపుంమృగేంద్రాకృతిం
లబ్ధ్వాయస్సమరే హిరణ్యకశిపుంహత్వా ప్రపేదేశ్రియం 123

శ్లో॥ జీయాత్ స్థావరజంగమాంచిత జగన్నాథః ఫణీంద్రస్ఫుటా
నిద్రాళుః పరమః పుమాననవఘనశ్యామస్సువర్ణాంబరః
యః ప్రాగ్వామననామకోనవవటోర్వేషం గృహీత్వాబలే
స్స్వారాజ్యాపహృతించకార చరణన్యాసైస్త్రిభిశ్చిత్రదైః. 124

శ్లో॥ జీయాన్మే్హృది వేణుగానరసికః కాళీయభోగిస్ఫుటా
రత్నశ్రీలసమానపాదయుగళస్సోఽయం ప్రభుగ్రామణీః
యః పూర్వం జమదగ్నిమౌనితనయస్సన్ కార్తవీర్యార్జునం
హత్వా శేషధరాధరాన్ పరశునాచిచ్ఛేద యుద్ధాంగణే. 125

శ్లో॥ జీయాన్మత్పురతః కృతావతరణః గోలోకతస్సోఽముక
శ్రీకళ్యాణగుణాకరః ప్రణయనీముగ్ధేక్షణాలం కృతః
ఆసన్ రాఘవనామకోహరిధనుర్భంజ న్విదేహాత్మజాం
గృహ్ణన్యః కలయాంబభూవ సమరేలంకాధిపంరావణం

శ్లో॥ జీయాద్గోపవధూపయోధర తటీసంలిప్త కస్తూరికా
ముద్రాముద్రిత వత్సలోల తులసీమాలావళీ భూషితః
యః ప్రాగానకదుందుభేస్తనుభవోభూత్వా యశోదాగృహే
కించిత్కాలముపాస్యకంసనిధనం కృత్వాసమాపప్రథాం. 127

శ్లో॥ జీయాద్గోకుల రక్షకః కమలయాసంశ్లిష్టవక్షా యశో
ధామా కోఽపియువా మదక్షిపుర త స్సాక్షాత్క్రియా మేయివాన్
సోఽయం యత్త్రిపురాసుర ప్రణయినీ సౌశీల్య మత్యుజ్వలం
బౌద్ధస్సన్ కృతవాన్ కుబోధవిషయైరాస్తిక్య మూస్యైర్హృతం.

శ్లో॥ జీయాచ్ఛ్రీసనకాది మౌనివినుతిప్రీతః కళింగాత్మజా
మజ్జద్గోపవధూదుకూల హరణవ్యాపార బద్ధాశయః
సోఽయం యస్య పవిత్ర పాదకమల ధ్యానాద్భవాంభోనిధిం
తీర్త్వా దివ్యపదం భజంతి పునరావృత్త్యా విహూన్యంజనాః. 129

శ్లో॥ విమోహతృణవహ్నయో వ్యసనతూల జంఝానిలా
స్థిరప్రమద హేతవ స్స్మరణయజ్ఞ యూపప్రభాః
నమద్దివిజభూరుహాభవ భయాద్రి పజ్రప్రభా
రసౌఘపరివర్షిణో విమలనామ శబ్దాస్తవ. 130

శ్లో॥ సుశీతల సుధాస్రవత్ప్రకటకోణసంభూషితైః
కుతాపనికరఘ్న! సంమ్మృడయ మాదృగజ్ఞాన్ జనాన్
ప్రభూత కరుణారసస్నపిత జంతుజాలైశ్చల
స్మనోజ్ఞ మృదుతారకైర్జననతారకై రీక్షణైః 131

శ్లో॥ కరచరణ సరోజస్ఫార నేత్రారవింద జాతో
మృదులమరకతాంగస్ఫూర్తిభిశ్శైవలాఢ్యః
అతులమధుర కారుణ్యోద పూరోభవాన్నో
మృతమహిత తటాకస్తాపభాజాంహి నూనం. 132

శ్లో॥ యత్కాంక్షిత స్తృణ మివతరాం దివ్యభోగాస్త్యజంతో
కాయక్లేశం బహువిధతపోజాయమానం వహంతః
కామక్రోధ ప్రముఖ విరసం వృక్షషండం దిహంతో
ద్యాపేక్షంతేనలపమపిత త్వత్ర్రిభావేమునీశాః. 133

శ్లో॥ ముక్తాస్త్రూ-రావిరతనయనానందబిందూఘ ధారై
రంతర్ముద్రావిశిత కలుషైశ్చా స్తిరిగ్ధ ప్రభూతైః
యౌష్మాకీన స్తుతిరవ సమాకృష్ట కందర్పదర్పై
ర్విజ్ఞానీశై ర్నిబిడభవనే దేహివాసంప్రభో ! మే. 134

ఉ॥ ఆవిధి స్తోత్రమున్సలిపి యంతటనాతఁడు కన్నువిప్ప రా
ధావనమాలికాధరులు తత్క్షణముద్గమనానురీతి బృం
దావనమేగె పిమ్మట యథార్థపు రూపముతోడ సర్వధా
మా వరు లిద్వరాత్మపురమందునఁ జేరిరి తేవసంబునన్. 135

గీ॥ ఆమహాశ్చర్య పరిణతి నరసియుక్తి
పరవశత నున్నయట్టి దంపతులఁజూచి
నారదుఁడు దివ్యగాన విశారదుండు
యటను జరిగిన కథనంత నిటువచించె. 136

ఉ॥ భో! మహనీయ! నీకడకు ముందుగ నిన్నుఁదరింపజేయు సు
శ్రీమధురేష్ఠ భక్తజన సేవ్య మనోహరరూపదీప్ర రా
ధా మురళీధరద్వయమె తైర్థిక శిష్యులమాడ్కి వచ్చె నీ
వీమహినెంత ధన్యుఁడ వెఁకేటికి నీ కల మోక్షమేసుమీ. 137

ఉ॥ ఆరయ పూర్వమందు భవదాత్మజ తత్సతి సత్యభామ కం
సారి విలాసమిద్ది యొక శాపముచే నిటు నీకు పుత్రికా
కారముదాల్చె తత్త్వమిదిగావున చిత్రమునొందెదేల ? నీ
వో! రమణీయశీల! యిటపూర్వము శాపమునందితౌ సుమీ.

గీ॥ కాసవనమాలి దుఃఖి రూపాననీకు
గానబడి జెప్పినటువంటి గాధనెల్ల
మరల నొకసారి నీమనస్సరణియందు
పొలుఁజూడుము దెలియు నీప్రభవమెల్ల. 139

గీ॥ నీకు నిప్పుడు గాన్పించు నిర్వురొకతె
గాని నీభక్తి భావనా గరిమకతన
రాధికా కృష్ణరూపంబు రక్తిదాల్చె
నందు నొక్కఁడు గోలోకమందునుండు. 140

గీ॥ నీకు రెండవమారు గాన్పించినట్టి
మురళిధరుఁడన్న నీసుత మోహమంద
కోటిమన్మథ సౌందర్య ధాటివెలుగు
రూపమునుదాల్చి నీపురిలోన నుండె. 141

గీ॥ ప్రాగ్భవంబున నీవు శాపమును బెట్టి
షహిత శాపము నీకు గ్రమ్మరఁ జెలంగె
వారలె మీరు దొందరబాటువలన
సంక్రమించె నేతాదృశ జన్మమీకు. 142

ఉ॥ ఈవిధిమీరు జన్మ మిటనెత్తగ వత్తురటంచు నెంచి బృం
దావనచారియైన హరి నందపురంబును సృష్టిజేసి స
త్యా వనమాలిరూపమును దాలిచి చెలంగుచునుండె నందు కృ
ష్ణా పరపూరమన్న యమునానదియేనుమి దివ్యభావనా 143

ఉ॥ నీవును రాధ పూర్వమున నిత్యవిభూతికిఁ జేరగోరి సం
భావసఁ జేసినారు భగవంతుని యద్దిఫలించె నేడు గో
దావిమలాత్మ కిప్పుడు యథావిధి పెండ్లినొనర్పఁ బొమ్ము ప్రా
చీవర దిక్కునందు రవిచేరగవచ్చుచునుండెఁ జూడుమా. 144

ఉ॥ నీవిఁక రాధతోఁగలసి నిత్యవిభూతికిఁ జేరితేని కృ
ష్ణా విమలప్రవాహమును నందపురంబును రెంటిగూడ బృం
దావన మేగునయ్య యదిదగ్గరనయ్యెను వేణుపాణి న
న్నీవిధిఁ జెప్పుమంచు మహనీయనియోగముచేసె నెంతయున్.

గీ॥ గాన నేబోవుచుంటివి కర్మభక్తి
పెంపు జెందగదేటికి పెండ్లిజేసి
నేటి కాఱవ రోజున నాటిరాత్రి
భార్యతోగూడ ముక్తిని బడయగలవు. 146

కం॥ అని యీవిధమునఁ బలుకుచు
ఘనమతియగు నారదుండు గానముచేతన్
మనమున గృష్ణుని నెన్నుచు
చనియెను తే గాలిమహతి సన్నగమ్రోయఁగా. 147

ఉ॥ అంతట నాగృహస్థు ముదమారగ రాధయు వెంటనంట ని
శ్చింతగ నింటికేగి యటఁజేరినవారికి తద్విచిత్రవృ
త్తాంతముఁజెప్పి పిమ్మట యథావిధి దేవికి పెండ్లిజేసి దీ
క్షాంతమునందు మార్గళికి స్వస్తినిజెప్పి నిరీక్షసుండగా. 148

ఉ॥ ఆరవనాటిరాత్రి పరమాత్ముఁడు కృష్ణుఁడు కోటిమన్మథా
కారముదాల్చి స్వప్నమున గన్పడి నీవిఁక రాధతోడ నీ
సారె స్వయంప్రభోరు విరజాతట దివ్యవికుంఠ లోకముఁ
జేరుమటంచు జెప్ప నట్లజేరెను తత్క్షణ మాతడెంతయుఁ. 149

గీ॥ స్వప్నమున మున్ను నాకు సాక్షాత్కరించి
స్వీయగాథను నాచేతఁ జెప్పుకొనిన
పరమపదముననున్న యామురళీ ధరుఁడె
సుమ్మ శ్రీ నిత్యసూరిగఁ జూడనొప్పె. 150

గీ॥ వారిమంగళా శాస్త్రప్రభావకతన
రచన చేసితి నీలాటి రమ్యకథను
గానఁ బెద్దల నేరీతినైన పూజ
సలుపుచేసుమ్ము సకలార్థ సాధకంబు. 151

గీ॥ వారుచూడగ నెటువంటివారలైన
వారిమంచినె గ్రహియింపవలయుగాదె
మొగలిచెట్టుకు పాములు మూగియున్న
దానిపువ్వునె గ్రహియింప దలచినట్లు. 151

ఉ॥ పాపము! నన్నెదెప్పు దెడబాయక నూతనమైన దివ్యమే
ధాపురుశక్తినిచ్చిన సుధాకరమూర్తి హయాననుండు గా
ధా పరిపూర్తిసల్పెను వృథాయగునే దనునమ్ముకొన్న నే
నాపరమాత్మునమ్మితిని నాతఁడు నమ్మెను నన్నెదెంతయున్.

ఉ॥ నమ్ముదు నమ్మకుండుదరి నాహృదయానికి వేద్యమౌను లో
కమ్మిఁక నెట్టులన్న తురగాస్యుఁడు నాయెడనుండెనంచు నే
నమ్మితి వట్టి ప్రత్యయమె నన్ను కృతార్థునిగాగజేనె శ్రే
యమ్ము యశంబు సౌఖ్యమును మాన్యత సిద్ధిలు నాకువానిచేన్.

ఉ॥ ఔను; సతంబు నేమతురగాసన దైవతమంత్రరాజ సం
ధానముచేత నూతన కథారచనంబున నూనుకొందు గా
సీ నవనీత తుల్యకమనీయ కవిత్వమునెంచిచూడ మే
ధావిధులైన మీరలెగదా దగువారు రసజ్ఞులౌటచేన్. 155

గీ॥ కనుక మహనీయులార! నాకవనమందు
దప్పులున్న క్షమింపఁ బ్రార్థనమొనర్తు
పరమఁ దెప్పుడు నిజపదసార్థకుండు
కుమతి యెట్లన్న నాకేమిఁ గొరఁతలేదు. 156

ఉ॥ ఈకథ విన్నవారల కహీనసుఖంబులు సంభవించు సు
శ్రీకుఁడు వేణుపాణి గృహసీమ వసించును వ్రాయువారి కీ
హాకరుఁడై జెలంగు ముదమారఁగ నెప్డు పఠించువారి క
య్యా! కఫవాతపిత్తరుజలంటవు దీనినిఁ జెప్పువారికిన్. 157

గీ॥ కలఁడు కణ్వ వశిష్ఠాత్రిగాధితనయ
వామదేవాది ముని పరంపరలయందు
జేరి మిక్కిలి ప్రఖ్యాతిజెందినట్టి
భవ్య విజ్ఞానియొక భరద్వాజమౌని. 158

ఉ॥ ఆమహనీయ దివ్య విమలాన్వయమందుఁ దెలంగుచుండె శ్రీ
ధామమనంగఁ జెల్లుబడిదాల్చిన శ్రీ గుదిమెళ్ళ సంజ్ఞ వి
ద్యామృదులైనవారలకు దావలమౌ నొకశాఖ తత్ప్రతి
ష్ఠామ సృణత్వమీదృశ వచస్కుల కందదు చెప్పఁజూచినన్.

గీ॥ ఆమహాన్వయమందున నవతరింతు
రధికవిద్యులు బహుశాంతులైనవారు
కౌస్తుభామృత విధుకల్ప కములమాడ్కి
గలుగు దుర్జనుఁడెటొ హాలాహలముపగిది. 160

గీ॥ మలిన సంపర్కమునగాని మంచివస్తు
వరయ నొకవిధమగు కాంతినందలేదు
ప్రకృతి భాస్వరమగు సువర్ణంబుగూడ
నికషమునఁగాని కాంతులనీనబోదు. 161

కం॥ ఆర్యుఁడు సీతారామా
చార్యుఁడు గుదిమెళ్ళ వంశజలధిని రంగా
చార్య కుమారుఁడుగా బుధ
చర్యా ధుర్యుండు బుట్టె, చంద్రుఁడు మాడ్కిన్. 162

గీ॥ అతని సహధర్మపత్ని సీతాభిధాన
సద్గుణనిధాన విష్ణుపూజావధాన
వారిసుతులందు రెండవవాడ నేను
పేరు రామానుజుండని బిలుచుచుంద్రు. 163

గీ॥ శ్రావ్యమగు సంస్కృతాంధ్ర భాషాకవిత్వ
మబ్బె తురగాస్యమంత్ర మాహాత్మ్యకలన
ప్రాయ మిరువదినాల్గు సంవత్సరములు
వ్రాసితిని మురళీధర విలాసకృతిని. 164

ఉ॥ అరయన్ తామరతంపరట్లు భపదీయ శ్రీలపంశంబు శ్రీ
మురళీపాణి కృపావిశేష విలసన్మార్గావలోక ప్రథా
స్ఫురణన్ వృద్ధినిఁ జెందుగాక; ధర నీపూర్వోత్త పుణ్యంబులీ
పిరుసన్ బందెను కోటిరెడ్డి మృదుభావా మత్కృతిశ్రప్రధన్. 165

ఓం

శాంతి శ్శాంతి శ్శాంతిః సర్వేజనాస్సుఖినోభవంతు
సర్వం శ్రీ హయగ్రీవార్పణమస్తు.

సమాప్తము.

# శుద్ధాశుద్ధపత్రిక.

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 1 | 8 | శ్రీలంకరాజ్ఞు | శ్రీలకరాజ్ఞు |
| 2 | 4 | శ్రీయుజెలంగు | శ్రీయుచెలంగు |
| 9 | 16 | మితాతి | మాతాతి |
| 9 | 21 | స్వాంపశీయు | ప్వాపంశీయ |
| 11 | 16 | వారిల | వారల |
| 17 | 13 | రోజ్జాయుర్ | రోజ్జాలుర్ |
| 25 | 19 | రాసి | రాశి |
| 32 | 16 | రామశ్కృధా | రామసస్కృధా |
| 34 | 9 | ముళ్ళీ | ములళ్ళీ |
| 36 | 1 | ముసటం | ములటం |
| 36 | 16 | మూర్తి | మూర్తి |
| 37 | 15 | వాను | వాస |
| 38 | 12 | నిర్వా | నిర్వు |
| 39 | 13 | బిలి | ఒలి |
| 41 | 13 | బిద్ధి | బిద్ది |
| 43 | 17 | సూర్ధప | సూర్ధవ |
| 46 | 11 | వేదెపణ | వేదెదణ |
| 48 | 13 | మూమెను | మూమెనా |
| 49 | 5 | దో ? ని | వో ? వి |
| 49 | 10 | వారాంరాశ | వారాంరాశ |
| 53 | 5 | త్యాగగ | త్యాగ |
| 53 | 16 | అదిపముసు | అదియముగా |